ప్రజాహితమే మా అభిమతం

సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 16 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 107
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం

కీలక ఖనిజాల ఎగుమతులు నిలిపివేత
టెక్నాలజీ, ఎలక్ట్రానికి పరికరాలకు ముడిసరుకు దెబ్బ

వాషింగ్టన్,ఏప్రిల్15(సాక్ష్యం):
అమెరికా- చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో చైనా కూడా ట్రంప్ తీరుకు ఘాటుగా సమాధానం ఇస్తోంది. ఈక్రమంలో అమెరికాకు అవసరమైన పలు వస్తువులపై నిషేధం విధించి, ఎగుమతలను నిలిపివేసింది.

మిగతా 2 లో..

ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి
కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్15(సాక్ష్యం):
దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు

మిగతా 2 లో..

వీకెండ్ రాజకీయాలు చేయొద్దు

ఎవరికి వాళ్లు ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు

- పార్టీ గీతదాటితే ఊరుకునేది లేదు
- మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ సూచన
- రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- అనేకకార్యక్రమాలు అమలుచేసి చూపాం
- సీఎల్పీ సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఏప్రిల్15(సాక్ష్యం):
రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు.

మిగతా 2 లో..

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ క్లాస్ తీసుకున్నారు. ఎవరికి వాళ్లు ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎవరు ఏం మాట్లాడినా అంతా రికార్డవుతుందన్నారు. కొందరు ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారన్నారు. మంత్రి పదవులు అంశం అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. సంక్షేమపథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ ఎమ్మెల్యేలకు సూచించారు. తెలంగాణ పథకాలతో మోదీ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని.. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై ఏఐతో అబద్ధపు ప్రచారం చేశారన్నారు. ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తున్నాయని సీఎం అన్నారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జ్‌షీట్

ఛార్జిషీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

న్యూఢిల్లీ,ఏప్రిల్15(సాక్ష్యం):
'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై

మిగతా 2 లో..

నేటినుంచి జపాన్ పర్యటనకు సీఎం

- పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ పర్యటన
- పారిశ్రామిక పెట్టుబడులపై చర్చలు
- ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం
- 8 రోజుల పాటు సాగనున్న టూర్

హైదరాబాద్,ఏప్రిల్15(సాక్ష్యం):
తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా.. ఎన్ని పర్యటనలైనా చేస్తానంటున్న సీఎం రేవంత్.. ఇప్పుడు మరో టూర్ ఫిక్స్ చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన కోసం ఏప్రిల్ 15 రాత్రి బెంగుళూరు ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం ఆయనతో కలిసి వెళ్తున్నారు .తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా.. 8 రోజుల పాటు జపాన్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటన ఏప్రిల్ 16 నుంచి 22 వరకు జరుగనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి బృందం టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హిరోషిమా నగరాల్లో పర్యటించనున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. పారిశ్రామిక పెట్టుబడులు, సాంకేతిక సహకారం తదితర అంశాలపై చర్చలు జరగనున్నాయి. జపాన్‌లో కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్నారు.

మిగతా 2 లో..

ఇందిరమ్మ లబ్ధిదారులకు శుభవార్త

తొలివిడతలో 12మందికి చెక్కుల పంపిణీ

హైదరాబాద్,ఏప్రిల్15(సాక్ష్యం):
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల

మిగతా 2 లో..

ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు

ఈయేడు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్15(సాక్ష్యం):
దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని

మిగతా 2 లో..

వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

స్త్రీ సమ్మిట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఏప్రిల్15(సాక్ష్యం):
వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఫ్రీ రుణాలు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ.20 వేల కోట్లకు పైగా

మిగతా 3 లో..

మే15 నుంచి26 వరకు సరస్వతీ పుష్కరాలు

- కాళేశ్వరంలో పుష్కర ఏర్పాట్లు
- మొబైల్ యాప్ ప్రారంభం

హైదరాబాద్,ఏప్రిల్15(సాక్ష్యం):
తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్, పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పుష్కరాల వేళ భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలకు నిత్యం 50 వేల

మిగతా 3 లో..

భూముల అమ్మకంలో బీఆర్ఎస్‌తో పోటీ

- అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం
- పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను
- తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్15(సాక్ష్యం):
తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ప్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు.

మిగతా 3 లో..

తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో పురోగతి

- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి
- ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు
- గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ : మంత్రి శ్రీధర్‌బాబు
- సిటిజన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవం

హైదరాబాద్,ఏప్రిల్15(సాక్ష్యం):
గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమిగా ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు-భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా

మిగతా 3 లో..

పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు వేధించే నాయకులు, అధికారులను వదలబోం
సన్నాహక సమావేశంలో కవిత ఘాటు వ్యాఖ్యలు

కామారెడ్డి,ఏప్రిల్15(సాక్ష్యం):
ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో

మిగతా 3 లో..

సంపాదకీయం

రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్ని వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్షిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరింపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

వీకెండ్ రాజకీయాలు చేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాలను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం కోసం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాల గురించి వివరించారు. 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, 8 వేల కోట్లతో యువతకు అవకాశాలు, సన్న ధాన్యంపై రూ.500 బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తున్నాయని అన్నారు. సంక్షేమం ఒక ఎత్తైతే, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాలు మరో ఎత్తని ఆయన పేర్కొన్నారు. 'ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటి అంశాలను మేము పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత దశాబ్దాలుగా ఎందరో గొప్ప నాయకులు సాధించలేనివి. మన ప్రభుత్వం ధైర్యంగా, అందరితో చర్చించి, పారదర్శకంగా ఈ లక్ష్యాలను నెరవేర్చిందని విక్రమార్క గర్వంగా చెప్పారు. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ మొదలైందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించాం. ఇది సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ చేసిన గొప్ప అడుగని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో భూసంస్కరణల వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని, అందుకే దేశంలో సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిందని విక్రమార్క గుర్తు చేశారు. అయితే, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలు గతంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలకు రుచించడం లేదని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయాలు వారి అస్తిత్వానికే సవాల్ విసురుతాయి. అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తూ, ఉన్నది లేనట్టు-, లేనిది ఉన్నట్టు- చిత్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కంచ గచ్చిబౌలి వివాదంపై కూడా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్‌ను ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయి. వారు ఏనుగులు, పులులు తిరుగుతున్నాయని చెప్పినా, ప్రజలు సత్యాన్ని గుర్తిస్తారని వ్యాఖ్యానించారు.చివరగా, బహుజన వర్గాలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కుల సర్వే మీ కోసం, మీ హక్కుల కోసం కాంగ్రెస్ చేసింది. మాతో కలిసి నడవండి, బహుజన శక్తిని చాటి చెప్పండని ఆయన కోరారు.

ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం

మొదటిపేజీ తరువాయి..

చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయం వల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా పరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు- ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, -టె-స్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.

ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

మళ్లాలలని ఆయన సూచించారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ...ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు.పెట్రోల్, డీజల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు-న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం

లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ- రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు- గతేడాది విడుదలైన లాన్సెట్ ఎ÷-లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది. దీని ఆధారంగా గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడాల్సి ఉందన్నారు.

నేటినుంచి జపాన్ పర్యటనకు సీఎం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని జపాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరనున్నారు.ఏప్రిల్ 16న సీఎం బృందం నారిటా ఎయిర్‌పోర్ట్ ద్వారా జపాన్ చేరుకోనుంది. అదే రోజు జపాన్‌లోని భారత రాయబారి తో ఆతిథ్య భేటీ జరుగనుంది. ఏప్రిల్ 17న టోక్యోలోని సోనీ గ్రూప్, జైకా, %జీజు=ా%, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ వంటి ప్రముఖ సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీ సందర్శిస్తారు. ఏప్రిల్ 18న, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించిన అనంతరం టోక్యో గవర్నర్ తో ముఖ్యమంత్రి మర్యాదపూర్వక భేటీ అవుతారు. తర్వాత ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ ప్రతినిధుల సమావేశం, అలాగే టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ వంటి దిగ్గజ సంస్థల సీఈవోలతో భేటీలు జరగనున్నాయి. అనంతరం సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన జరుగుతుంది.ఏప్రిల్ 19న, టోక్యో నుంచి ఓసాకాకి వెళ్లే మార్గంలో మౌంట్ ఫుజి ప్రాంతాన్ని మరియు అరకురయామా పార్క్‌ను సీఎం బృందం సందర్శించనుంది. ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి బృందం కిటాక్యూషు సిటీకి వెళ్లి మేయర్ తో సమావేశమవుతుంది. ఎకో టౌన్ ప్రాజెక్ట్, మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్ సందర్శన కూడా షెడ్యూల్‌లో ఉన్నాయి. ఏప్రిల్ 21న ఓసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ ప్యావిలియన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం, ఒసాకా రివర్ ఫ్రంట్ సందర్శన జరుగుతుంది.ఏప్రిల్ 22న, ముఖ్యమంత్రి బృందం హిరోషిమా వెళ్లి పీస్ మెమోరియల్ ను సందర్శించి, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పిస్తారు. తర్వాత హిరోషిమా వైస్ గవర్నర్, అసెంబ్లీ చైర్మన్, అలాగే జపాన్%-%ఇండియా బిజినెస్ చాప్టర్ తో సమావేశాలు నిర్వహిస్తారు. హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీని కూడా సందర్శించనున్నారు. ఈ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం అదే రాత్రి ఓసాకాలోని కాన్సాయ్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి, ఏప్రిల్ 23న ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంటారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జ్‌షీట్

మొదటిపేజీ తరువాయి..

ఏప్రిల్ 25న దిల్లీ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది.మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. హరియాణాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటు-చేసుకోవడం గమనార్హం. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీ-వల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది.

తాజాగా దిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు- తెలిపింది.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమనేది చట్టబద్ధమైన పాలన ముసుగులో ప్రభుత్వ ప్రాయోజిత నేరంగా కాంగ్రెస్ పేర్కొంది. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నేతలపై ఛార్జిషీట్ దాఖలు చేయడం.. ప్రధాని, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలు, బెదిరింపులకు పాల్పడటం తప్ప మరొకటి కాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ, నాయకత్వం మౌనంగా ఉండబోవన్న ఆయన.. 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ అగ్రనేతల పేర్లతో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై ఆ పార్టీ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ స్పందించారు. ప్రతీకారంతో, విపక్ష నేతలను ఉచ్చులో పడేసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కానీ, ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ భయపడదన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019

పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

మొదటిపేజీ తరువాయి..

కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు

పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

మే15 నుంచి26 వరకు సరస్వతీ పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి..

నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరంలో 17 అడుగుల ఏకశిల రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు- తెలిపారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో టెంట్ సిటీ- నిర్మించనున్నట్లు

చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 35 కోట్లు- కేటాయించిందని మంత్రులు పేర్కొన్నారు. తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏజింతల్ గ్రామ శివారులోగల డబల్ బె డ్ రూమ్ వెనకాల అక్రమంగా మట్టి తవ్వకాలు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంఈరోజు తేదీ 15 4 2025 నాడు తెల్లవారుజామున 4 గంటల సమయంలో రేజింతల్ గ్రామ శివారులో గల డబల్ బెడ్ రూమ్ వెనకాల అక్రమంగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అధికంగా తనర్జనే లక్ష్యంగా టిప్పర్ లారీలలో జెసిబి తో మట్టి తవ్వి సదాశివపేట పట్టణ పరిధిలో గల వివిధ వెంచర్లకు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు అని నమ్మదగిన సమాచారం రాగా సదాశివపేట పోలీసు వారు అట్టి టిప్పర్ లారీ నెంబర్ %ూ05ఖజ%2943 మరియు%ం+08ఖ4782 జీజదీ చీూ. ూ15ఖీ+%8453 గలవాటి డ్రైవర్లను విచారించగా ఏడాకులపల్లి సుధాకర్ మోబిన్ మహమ్మద్ మరియు జెసిబి డ్రైవర్ మొహమ్మద్ గఫర్ వారి యొక్క యజమానులు కిరణ్ కుమార్ మరియు మేతరి సుభాష్ జెసిబి ఓనర్ ప్రమీల గార్ల ఆదేశాల మేరకు ఇట్టి మట్టిని అక్రమ రవాణా చేస్తున్నట్టు ఒప్పుకున్నారు రెండు టిప్పర్లు ఒక జెసిబి ని సీజ్ చేసి అనంతరం తగు చట్టరీత్య చర్య గురించి తాసిల్దార్ సదాశివపేట గారికి పంపనైనది అక్రమంగా ఎవరైనా మట్టిని త్రవ్వడం రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడినచో చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సదాశివపేట పోలీస్ ఇన్స్పెక్టర్ గారు ఎం మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు

తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో పురోగతి

మొదటిపేజీ తరువాయి..

ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ

సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ÷-లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

భూముల అమ్మకంలో బీఆర్ఎస్‌తో పోటీ

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాల్రకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా

దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమి నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బొరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదారాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

మొదటిపేజీ తరువాయి..

లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తాజ్ డక్కన్ హోటల్ లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టి-. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ- కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించి డిప్యూటీ సీఎం.. మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం తరతరాలుగా జరుగుతూనే ఉందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిందని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహిళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఫ్రీ బస్ స్కీం సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని అన్నారు డిప్యూటీ- సీఎం. సోలార్ ఎ÷-లాంట్ నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించామని, దీంతో సోలర్ ఎ÷-లాంట్ నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం లభించిందని అన్నారు. ఇలాంటి స్త్రీ సమ్మిట్ లతో మహిళా సాధికారత సాధించవచ్చుని పిలుపునిచ్చారు.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్
ఆప్‌కీ ఉమ్మీద్ కా ఖాతా
(షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)
జోనల్ ఆఫీస్: వెంకట్ ప్లాజా 2, గ్రీన్‌ల్యాండ్స్ రోడ్, పంజాగుట్ట ఆఫీసర్స్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082
నమోదిత కార్యాలయం: ఉత్కర్ష్ టవర్, NH - 31 (ఎయిర్‌పోర్ట్ రోడ్), సెహ్మల్‌పూర్, కాజీ సరై, హర్హువా, వారణాసి, UP-221 105.

స్థిరాస్తి స్వాధీన నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమం 3 తో చదవబడిన 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి ప్రతి ఖాతాపై పేర్కొన్న తేదీ నోట్‌లపై డిమాండ్ నోటీసు జారీ చేశారు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద వివరించిన ఆస్తులను ఈ చట్టంలోని సెక్షన్ 13(4) రూల్ 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి **సింబాలిక్ స్వాధీనం** చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తులతో ఏదైనా లావాదేవీ క్రింద ప్రతి ఖాతాకు సంబంధించి పేర్కొన్న మొత్తాలు మరియు వడ్డీలకు **ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు ఇక్కడ వివరించబడిన రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానించడమైనది.

క్ర. సం.	బ్రాంచి పేరు	అకౌంట్ నం.	రుణగ్రహీత/గ్యారంటర్ (ప్రాపర్టీ యొక్క యజమాని)	డిమాండ్ నోటీసు తేదీ	స్వాధీనం నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి అమౌంట్
1	హైదరాబాద్	154214000 0006360	శ్రీ వెంకట సుబ్బయ్య నక్క తండ్రి పిచ్చయ్య నక్క (రుణగ్రహీత & తనఖాదారు) మరియు శ్రీమతి నాగ రాజకుమారి నక్క భర్త వెంకట సుబ్బయ్య నక్క (సహ-రుణగ్రహీత)	02-09-2024	09-04-2025	₹4,23,120.15/-

ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్సిల్): సెక్యూరిటీ షెడ్యూల్ - I ఓపెన్ ప్లాట్, సర్వే నం. 234/16, వల్లభరావుపాలెం గ్రామం, పెద్దపాలెం గ్రామ పంచాయతీ, పొన్నూరు మండలం మరియు ఉప జిల్లా, తెనాలి రిజిస్ట్రేట్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522112. ఆస్తి సరిహద్దులు- తూర్పు: జూటు ప్రకాశరావు స్థలం, పడమర: జూటు గోపి స్థలం, ఉత్తరం: జూటు కోటేశ్వరరావు స్థలం, దక్షిణం: 3 గజాల గల్లీ. **సెక్యూరిటీ షెడ్యూల్ - II** ఓపెన్ ప్లాట్, సర్వే నం. 219/1A, డోర్ నంబర్ 3-63 దగ్గర, జూపూడి గ్రామ పంచాయతీ, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212. సరిహద్దులు- తూర్పు: పంచాయతీ బజార్, పడమర: కార్యనిర్వాహకుడు మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: కార్యనిర్వాహకుడు మరియు ఇతరుల స్థలం, దక్షిణం: కర్నాటి అంకమ్మ స్థలం.

1	హైదరాబాద్	15421400000 07040	శ్రీ సయ్యద్ బాజీ తండ్రి ఖాలేషా (రుణ గ్రహీత) మరియు శ్రీమతి సయ్యద్ ఇంతియాజ్ భర్త సయ్యద్ బాజీ (రుణగ్రహీత & తనఖాదారు)	28-11-2024	09-04-2025	₹ 4,44,532.68/-

ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్సిల్): సర్వే డి.నం.272/4, బ్లాక్-3, డోర్ నం.120 దగ్గర, డోర్ నం.5-70 (ఇంటి పన్ను ప్రకారం), అసెస్‌మెంట్ నం. 1212, అరుంబకబ్ లిమిట్స్, గుల్లపల్లి గ్రామం & గ్రామపంచాయతీ, చెరుకుపల్లి ఉప జిల్లా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522309. ప్రాపర్టీ సరిహద్దులు - తూర్పు: షేక్ జహీర్ బీ మిగిలిన స్థలం, పడమర: మహమ్మద్ అబ్దుల్లా సైట్, ఉత్తరం: బజార్, దక్షిణం: షేక్ ఆడమ్ షఫీ & బొర్రు శ్రీనివాసరావు సైట్.

తేది: 16/04/2025
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(అధీకృత అధికారి)
రవీందర్ కుమార్ రాథోర్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ఫ్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032
పరిపాలనా కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.Q2, ఆరం క్యూ పార్క్, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710

సింబాలిక్ పొజిషన్ నోటీసు

దిగువ సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది, దాని ఇన్‌కార్పొరేషన్ తేది. 30-11-2022) ప్రకారం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (చెప్పబడిన నియమాలు)లోని రూల్ 3తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించి డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి క్రింద ఇవ్వబడిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **15 ఏప్రిల్ 2025** నాటికి అమలులో ఉన్న ఈ చట్టంలోని సెక్షన్ 13(4) మరియు నిబంధనలలోని నియమం 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి అమౌంట్
1) సమీన్ ఎంటర్‌ప్రైజెస్ దీని ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ సయ్యద్ తస్నీమ్ గుల్జార్ W/o: సయ్యద్ మహబూబ్ పాషా, వయస్సు: 40 సంవత్సరాలు, R/o: h,no: 3-174, పుల్లయ్య బంజారా రోడ్, కల్లూరు, ఖమ్మం(d), పిన్ కోడ్: 507209. **2) సయ్యద్ తస్నీమ్ గుల్జార్,** W/o: మహబూబ్ పాషా వయస్సు: 40 సంవత్సరాలు, R/o:h,no: 3-174, పుల్లయ్య బంజారా రోడ్, కల్లూరు, ఖమ్మం(d), పిన్ కోడ్: 507209. **3) సయ్యద్ మహబూద్ పాషా** C/o: సయ్యద్ ఆడమ్, వయస్సు: 50 సంవత్సరాలు, R/o:h,no: 9-9-6, రామాలయం వీధి, చాకలి బజార్, ఖమ్మం (డి) పిన్ కోడ్ 507001, సెల్ నం.: 9989264934. **4) కొడుమూరి వెంకన్న,** S/o: కనకయ్య, వయస్సు: 55 సంవత్సరాలు, R/o: h,no: 3-8-240, వీధి రోడ్డు, జహీర్ పురా (v), ఖమ్మం (d), పిన్ కోడ్: 507003	రూ.4017924/- (రూపాయలు నలభై లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు మాత్రమే)

STPLITF2203310009- స్థిరాస్తి యొక్క వివరణ: ప్రాపర్టీ హోల్డర్ పేరు: సయ్యద్ తస్నీమ్ గుల్జార్ డాక్యుమెంట్ నం: 4927/2022:
ఖమ్మం, ఖమ్మం అర్బన్ రెవెన్యూ మండలం, ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపాలిటీ లిమిట్స్‌లో ఇంటి నం 5-2-246/బి/6/9/ఏ/1 ప్లాట్ నం.29 విస్తీర్ణం 220.00 చ.గజాలు లేదా 183.94 చ.మీటర్లకు సమానం సర్వే నం. 475లో సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 30లో కొత్త శంకర్ రావుకు చెందిన ఇం.నం.5-2-246/బి/6/1గల ఇల్లు, పడమర: 30.0 ఫీట్ ప్రతిపాదిత రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.34లో అలీంకు చెందిన ఇం.నం.5-2-246/బి/6/9, దక్షిణం: ప్లాట్ నం.24

పైన పేర్కొన్న స్థిరాస్తిని SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన సింబాలిక్ స్వాధీనంలో ఉన్నారని మరియు రుణగ్రహీతలు లేదా ఏ వ్యక్తి అయినా ఈ నోటీసు అందిన తర్వాత, SFL యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ నోటీసులో సూచించబడిన పైన పేర్కొన్న ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని/పరాయీకరణ చేయరాదని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజలను హెచ్చరించడం జరుగుతుంది.

ప్రదేశం: ఖమ్మం,
తేది: 15-04-2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ఫ్లాట్ నం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032
పరిపాలనా కార్యాలయం: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.Q2, ఆరం క్యూ పార్క్, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710

సింబాలిక్ పొజిషన్ నోటీసు

దిగువ సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట

మే 14న మిస్ వరల్డ్ టీం రాక

రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

సమన్వయంతో విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్):
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేట లోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ

పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిడియుజికేవై నైపుణ్య శిక్షణ కేంద్రాలను సందర్శించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మిషన్ మేనేజర్ శశి కుమార్ యాదవ్

హైదరాబాద్(సాక్ష్యం):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డి డి యు జి కే వై) నైపుణ్యాభివృద్ధి

శిక్షణా కేంద్రాలను, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మిషన్ మేనేజర్ శ్రీ శశి కుమార్ యాదవ్ 15 ఏప్రిల్ న సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో సంభాశిస్తు వారికి అందుతున్న సదుపాయాలు, శిక్షణ తీరు గురించి వాకబు చేసారు%%% ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి జీవనోపాది అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ సందర్శన లో వారితో పాటు జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శ్రీ కుమార్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా అధికారి శ్రీ ప్రఫుల్ మరియు శిక్షణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్):
భారీ వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కీ బి ఆర్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్

పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ములుగు జిల్లా మంగపేట మండలం ఏటురునాగారం మండల పరిధిలో కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 3.000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్టు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కి విన్నవించారు. రైతులు కౌలు రైతులు పట్టా లేని రైతులు భూమి ఎక్కువ ఉండి పట్టాలో తక్కువ ఉన్న రైతులు కూడా ఉన్నారని ఫీల్డ్ లో చూసి వారికి కూడా నష్ట పరిహారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి . కాకులమర్రి ప్రదీప్ రావు. పొరిక గోవిందు నాయకు, మల్క రమేష్ , తక్కెళ్ళపెల్లి మోహన్, రైతులు ఎస్.కె. అసైన్, జాడి భోజరావు, కొండగుర్ల ముత్తయ్య, కాళ్ల రామకృష్ణ.దాసరి బుజ్జన్న, కొప్పుల వెంకట్రావు, జాడి సమ్మయ్య, ఎండి అబ్బూర్, ఎండి, ముస్తఫా, ఎస్.కె ఖలీల్, కటుకూరి రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది.

త్రాగునీటికి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు..

సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 15 ,(సాక్ష్యం న్యూస్)
ప్రజలకు ఎండాకాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా లో త్రాగు నీటికి సరఫరాకు ఇబ్బంది లేకుండా

సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.మంగళవారం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ మ్యారేజ్ నుండి అధికారులు 300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణ తో మిషన్ భగీరథ ఇరిగేషన్ అధికారుల సమన్వయతో నీటి ని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఎండాకాలం ఏప్రిల్, మే నెలలో త్రాగు నీటికి ఇబ్బంది తలె త్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

షిరిడి సాయిబాబా దేవాలయంలో జ్యూట్ బ్యాగుల శిక్షణ శిబిరము సందర్శించిన అధికారులు

ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్

ఏటూరు నాగారం
ఏప్రిల్ 15(సాక్ష్యం న్యూస్):
ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని0 ఏటూరు

నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్టేట్ బ్యాంక్ వారి సహకారంతో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గత కొంతకాలంగా ఎస్బిఐ వారు వివిధ రంగాలలో మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం కోసం కృషి చేయడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ అందిస్తుండడంతో మంగళవారం జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ శిబిరమును సందర్శించి మహిళలు శిక్షణ పొందుతున్న తీరును పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్. అటవిశాఖ అరేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ లు. శిక్షణ శిబిరం సందర్శన అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్లాస్టిక్ మహమ్మారిని నియంత్రించడంలో ప్రకృతి పర్యావరణం ను కాపాడడంలో ప్రతి ఒక్కరు చైతన్యవంతులై గ్రామాలలో ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలు అనర్థాలను ప్రజలకు తెలియజేసి ప్లాస్టిక్ నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు. నేడు జూట్ బ్యాగుల శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఇట్టి శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకొని బ్యాంకు వారి సహాయ సహకారాలు తీసుకొని ముద్ర ఇతర రుణాలు పొంది వ్యాపార అభివృద్ధిలో పోటీపడి మహిళలు రాణించాలన్నారు. జ్యూట్ బ్యాగులు మార్కెట్లో అందుబాటులో ఉండడం చేత ప్రజలు ప్లాస్టిక్ కవర్లు. సంచులు వాడకుండా నియంత్రించవచ్చు అన్నారు. ప్లాస్టిక్ ను నియంత్రించడం ద్వారా పర్యావరణం కాపాడిన వారు అవుతామని తెలిపారు. జ్యూట్ బ్యాగుల శిక్షణ పొందుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని అందుబాటులో ఉన్న వివిధ రంగాలలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా సంతోషంగా జీవనం సాగించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా దేవాలయం చైర్మన్ పెండాల ప్రభాకర్. దేవాలయ కమిటీ సభ్యులు బచ్చు సతీష్. మహిళలు తదితరులు పాల్గొన్నారు

న్యాయవాదుల చట్టం సవరణకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఏప్రిల్ 15 ,(సాక్ష్యం న్యూస్)
అడ్వకేట్స్ యాక్ట్ కు సవరణ చేయటం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న ప్రతిపాదిత బిల్లును వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవదుల్లో విస్తృత ప్రచారం చేపట్టిందనీ ఎ ఐ ఎల్ యు నాయకులు డిమాండ్ చేశారు . మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదిత సవరణలతో బార్ కౌన్సిల్ స్వతంత్ర ప్రతిపత్తి ప్రశ్నార్థకం అవుతుందని, న్యాయవాద వృత్తి మనుగడకు ప్రమాదకరంగా పరుణమిస్తుందని, ప్రస్తుత చట్టాన్నే కొనసాగించాలని, విదేశీ లాయర్లను అనుమతించొద్దనీ డిమాండ్ చేశారు.ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ముసాయిదా బిల్లు ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలతో కూడిన ఎనిమిది పేజీల వివరణాత్మక కరపత్రాన్ని ఏ.ఐ.ఎల్.యు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి విడుదల చేసారు. జిల్లా వ వ్యాప్తంగా న్యాయవాదులకు కరపత్రాన్ని పంపిణీ చేశారు. కరపత్రంలో కొత్త ముసాయిదా బిల్లులోని లోపాలు, కేంద్ర ప్రభుత్వ ఏకపక్షవైఖరిని వివరించారు. ముసాయిదా బిల్లులో న్యాయవాదుల రక్షణ, సంక్షేమ చర్యలపై ఏమీ లేకపోగా, వృత్తిని ప్రమాదంలో పడేసే ప్రతిపాదనలు ఉన్నాయని తప్పుబట్టారు. ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం సవరించాలని చూస్తే, దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కొత్త బిల్లుపై ఇప్పటికే ఐలు పరిశీలనలు, ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. కేవలం న్యాయవిద్య చదువుకున్న వారు మాత్రమే న్యాయవాద వృత్తిలోకి అనుమతించాలని, న్యాయవాదులు మాత్రమే బార్ కౌన్సిళ్లకు ప్రాతినిధ్యం వహించాలని అభిప్రాయపడ్డారు. ఆయా రాష్ట్రాల బార్ కౌన్సిళ్లలోగానీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలోకి గాని కేంద్ర ప్రభుత్వం ముగ్గురు

న్యాయవాదేతర వ్యక్తులను నియమించాలని చూడటం అప్రజాస్వామ్య విధానమని విమర్శించారు. కొత్త సవరణ చట్టం న్యాయవాదుల ఉనికిని దెబ్బతీసేవిధంగా ఉందని గుర్తు చేశారు. కొత్త ప్రతిపాదిత ముసాయిదాలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పేరే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బార్ కౌన్సిళ్ల ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్నాయన్నారు. కేసులను ఎదుర్కొంటున్న న్యాయవాదులు ఆయా సందర్భాల్లో అనర్హతకు గురయ్యే ప్రమాదముందని తెలిపారు. లౌకిక, ప్రజాస్వామ్య, స్వతంత్ర భారతదేశంలో న్యాయవాదులతో సంప్రదించకుండా కొత్త చట్టం తేకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని, న్యాయవాదులను కాపాడుకునేందుకు ఎంతవరకైనా వెళతామని స్పష్టం చేశారు. ప్రజలు, న్యాయవాదుల తరపున ఉద్యమాలు, పోరాటాలు చేయకుండా అడ్డుకోవడానికే కొత్త చట్టం ద్వారా నియంత్రించాలని కేంద్రం చూస్తున్నదని విమర్శించారు.సామాజిక ఉద్యమాల్లో న్యాయవాదులు పాల్గొనకుండా చూడాలనుకోవడం అవివేకమన్నారు. బార్ కౌన్సిల్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలనుకోవడం కేంద్ర ప్రభుత్వ భ్రమ మాత్రమేనని వ్యాఖ్యానించారు. కొత్త సవరణ చట్టం ప్రతిపాదనల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ న్యాయ వాదులకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలేవీ లేవని గుర్తు చేశారు. ఇప్పటివరకు కౌన్సిళ్లు స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయని, కొత్త సవరణ ముసాయిదా స్వాతంత్రతను దెబ్బతీసేలా, వాటి స్వయం ప్రతిపత్తికే ప్రమాదం తెచ్చేలా ఉందన్నారు. న్యాయవాదులు కాని వ్యక్తులను భారత బార్ కౌన్సిల్లో నియమించాలని చూస్తున్నదనీ, ఇది న్యాయవాదులను అవమానించడమేగాక, కోర్టు అధికారాలను కించపరచడమే అవుతుందని చెప్పారు. ఆందోళన, నిరసనలు, ఉద్యమాలు చేయకుండా న్యాయవాదులను అణిచివేసే ప్రక్రియే కొత్త ముసాయిదా చట్టమని అన్నారు. కొత్త బిల్లు ద్వారా న్యాయవాదులపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. గాంధియ మార్గంలో ఆందోళన చేసినా వృత్తి నుంచి బయటకు పంపే ప్రయత్నం కేంద్రం చేస్తున్నదన్నారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతించరాదనీ, వారిపై నియంత్రణ చేయడం సాధ్యం కాదన్నారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతిస్తే భారత న్యాయవ్యవస్థను అవమానించడమే అవుతుందన్నారు. న్యాయవాదులపై దాడుల నివారణకు ఎలాంటి ప్రతిపాదనలు కొత్త ముసాయిదాలో లేవని అభి ప్రాయ పడ్డారు. న్యాయవాదుల సవరణ బిల్లు-2025ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. ప్రసాదరావు, రమేష్ కుమార్ మక్కడ్, జె. శివరాం ప్రసాద్, కె.పుల్లయ్య, పి.కిషన్ రావు, పాయం రవివర్మ, బండారు అరుణ్, రావిలాల రామారావు, అరికాల రవి కుమార్, మెదరమెట్ల శ్రీనివాస రావు, యు.గౌతమ్ కుమార్ ,తదితరులు , పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 15,(సాక్ష్యం న్యూస్),
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే పాల్వంచ టౌన్ ఎస్. ఐ. డి. రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టారు.రెండు కేసులలో జరిమానా చెల్లించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై.జి. రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా నలుగురు వ్యక్తులను బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగినట్టు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నలుగురికి జరిమానా విధించారన్నారు.

గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 15,(సాక్ష్యం న్యూస్),
మణుగూరు పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు . వివరాల్లోకి వెళ్తే మంగళవారం విశ్వసనీయసమాచారం మేరకు మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏడుల్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు సూచనలతో ఎస్ఐ రాజ్ కుమార్ , సిబ్బంది దిలీప్ ,శ్రీనివాస్ ,లక్ష్మయ్య గంగరాజు లతో వాహనాలు తనిఖీ చేస్తుండగా

ప్యాసింజర్ ఆటోలో అనుమానాస్పదంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకునీ విచారించడం జరిగిందన్నారు. ఒకరు సునారి ఆదిత్య (21) నేతకాని, విద్యార్థి, రూరల్ ఆఫ్ తోగూడెం, సత్యేంద్ర లోకేష్,(19), పినపాక మండలం తో గూడెం అను ఇద్దరూ కుంట గ్రామం నుండి ఒక కేజీ 300 గ్రాముల గంజాయిని త్రాగడానికి, చుట్టుపక్కల ఉన్న యువకులకు అమ్మడానికి తీసుకువస్తూ ఉండగా పట్టుకొని గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.

భూ భారతి నూతన రెవెన్యూ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్):
భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు, రెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టాన్ని అమలు తీసుకొచ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు

జిల్లాలో ని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై రెవిన్యూ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితిలో చాలా అరుదుగా దొరికే ఏ-రక్తదానం

ఏటూరు నాగారం ఏప్రిల్ 15(సాక్ష్యం న్యూస్):
ఏటూరునాగారం గవర్నమెంట్ హాస్పిటల్ లో శ్రావణి అనే డెలివరీ పేషెంట్ కి అత్యవసర పరిస్థితిలో మన ఏటూరు నాగారం గ్రామంనకు చెందిన. బండ రమేష్ ,చాలా అరుదుగా దొరికే ఏ- నెగిటివ్ రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు.. రక్తదాత మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ టు సపోర్ట్ బ్లడ్ డోనర్స్ సభ్యులు, నాగవత్ కిరణ్, మెరుగు హరీష్, వద్ది నరేష్,మల్యాల పవన్ ,నర్సింహులు మరియు హాస్పటల్ సిబ్బంది మురళి, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు

క్రాప్ ఇన్సూరెన్స్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్): జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్నటువంటి వడగళ్ల వాన వల్ల పంట నష్టపోయినటువంటి రైతు సోదరులు వారు పంట రుణం తీసుకున్నప్పుడు కానీ లేదా తరువాత కానీ క్రాప్ ఇన్సూరెన్స్ చేసినట్లయితే వారు వెంటనే సంబంధిత బ్యాంకులో కానీ లేదా మీరు ఇన్సూరెన్స్ చేసినటువంటి కంపెనీ వారికి తెలియజేసినట్లయితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు తమ పంట పొలాలను పరిశీలించి నష్టపోయినటువంటి రైతు సోదరులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి నష్టపరిహారంతో పాటుగా ఇన్సూరెన్స్ కూడా వచ్చే అవకాశం ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లాలోని రైతు సోదరులు గమనించి సదరు ఇన్సూరెన్స్ కంపెనీ లను సంప్రదించవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని సబ్ రిజిస్టార్ కు వినతి పత్రం సమర్పించిన దస్తావేజులేఖరులు

మల్కాజ్గిరి ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విధానంలో "స్లాట్" బుకింగ్ తీసుకురావడం, తెలంగాణలో ప్రస్తుతం 22 సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అమలుపరిచి దానిని కొనసాగిస్తున్న తీరు బాధాకరమని, సంవత్సరాల తరబడి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నమ్ముకొని దస్తావేజులు తయారు చేయడంతో పాటు ప్రజలకు అనేక విధాలుగా సహాయపడుతున్న దస్తావేజు లేఖరులతో సహా

న్యాయవాదులు ఇతరులు రోడ్డుపై పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి అటువంటి విధానాన్ని రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ఇన్స్పెక్టర్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, డీఐజీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, జిల్లా రిజిస్టర్ మేడ్చల్ మల్కాజ్గిరి వారికి తెలియపరచాలని మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినదని మల్కాజ్గిరి డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు తెలియజేశారు. మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులకు తెలియజేస్తానని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ రేపు బుధవారం దస్తావేజులేకరులందరు కలిసికట్టుగా నిరసన కార్యక్రమాన్ని మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం బయట ఉదయం 10 గంటల నుంచి శాంతి పూర్వక వాతావరణంలో చేస్తామని సబ్ రిజిస్టార్ కు తెలియజేశామని తెలిపారు. నేడు కూడా ఉదయం పది గంటలనుంచి మధ్యాహ్నం పన్నెడు గంటలదాకా దస్తవేజు దుకాణములను మూసి నిరసన కార్యక్రమం తెలియజేశామని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చేకొండా నరేష్ బాబు, వంశీ, కుమారి, మురళి, హిమజ ప్రభాకర్ కమల్ రాజ్, ఫారూఖ్, కేపీ ప్రసాద్, భార్గవ్ రామ్, రూప, జ్యోతి శంకర్, సుధీర్ యాదవ్ సంతోష్ యాదవ్ వారణాసి ప్రశాంత్, మునిపాల అనిల్, చలాన్ కృష్ణ, నజీర్, ఈశ్వర్, రామిరెడ్డి, యూసుఫ్ సంతోష్ జైన్, పి కృష్ణ, చింటూ అలియాస్ రాజశేఖర్, సాయి నరేష్ ఉడత నవీన్, జనార్ధన్, సుమన్, సాయి సుందరి, రాజు ముదిరాజ్, సూర్య కుమారి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణ కేంద్రంలో షీ టీమ్ భద్రత పకడ్బంధిగా ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు, జిల్లా గర్ల్స్ నాయకురాలు శ్రీగిరి రేణుక ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ సి.ఐ గణేష్ కు వినతిపత్రం అందజేత

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 15 తొర్రూరు ప్రతినిధి తొర్రూరు పట్టణ కేంద్రంలో షీ టీమ్ భద్రతని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు, జిల్లా గర్ల్స్ నాయకురాలు శ్రీగిరి రేణుక డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తొర్రూరు సిఐ గణేష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని రిక్షా కాలనీ వైపు గర్ల్స్ హాస్టల్స్ మరియు

పాఠశాలలు ఉండడంవల్ల అబ్బాయిలు నిత్యం అటువైపు తిరుగుతూ విద్యార్థినిలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదేవిధంగా పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో సాయంత్రం కాగానే బస్టాండ్ కొచ్చే విద్యార్థినిలను ఆకతాయిలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం షీ టీమ్స్ ని పకడ్బందీగా అమలు చేస్తామని చెబుతున్న తొర్రూరు పట్టణ కేంద్రంలో సరిగా అమలు కావడం లేదని విమర్శించారు కావున పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే నేటి నుండి పట్టణ కేంద్రంలో ప్రత్యేక పెట్రోల్ పెట్రోలింగ్ ని ఏర్పాటు చేయాలని స్థానిక సిఐ గణేష్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ తొర్రూరు మండల ఉపాధ్యక్షులు మహేష్ మండల నాయకులు త్రిష సందీప్ రిషి మహేష్ ప్రవీణ్ ప్రమోద్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలి

కొర్రమీను పెంపకంతో లక్షల్లో లాభాలు: కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 15 ,(సాక్ష్యం న్యూస్) ,సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్

జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయాల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదనీ, ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే , తక్కువ పడినా కూడా ఇబ్బందేనన్నారు. ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరు. కానీ, అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుందన్నారు. దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్లు అందరూ ,వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుందన్నారు. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలనితెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే అవకాశం ఉందన్నారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పౌండ్ నిర్మాణం, సుమారు రూ.మూడున్నరతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్,దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు రూ.15 కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు రూ.300 లకు అమ్మిన రూ .2,70,000 లు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జిపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని, చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పౌండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాల లోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని మరి ఇతర పంటల్లోనూ ఇంత ఆదాయం రాదని అందువలన జిల్లాలోని రైతులు మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో కొర్రమీను చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. కొర్రమీను చేపల పెంపకంలో నాణ్యమైన దానా వాడాలని, రోజుకు ఐదుసార్లు చేపలకి దాన వేయాలని సూచించారు. ఈ దాన అనేది ఆటోమెటిక్ గా సరఫరా అయ్యే విధంగా ప్రయోగాలను శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహిస్తున్నామని తెలిపారు. చేప పిల్లల్ని వాటర్ ట్యాంకర్ లో నాలుగు నెలలు పెంచిన తర్వాత వాటిని నీటి కుంటలో మట్టి , విశాలమైన ప్రదేశంలో పెంచడం ద్వారా పెద్ద పరిమాణంలో తయారవుతాయని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఇళ్లలో నీటిని కూరగాయల సాగు చేయవచ్చనారు. ఈ విధంగా రైతులు సాగు చేస్తే ప్రపంచం లో అతి

పెద్ద మహమ్మారి వచ్చిన కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది పడరు. సాఫ్ట్ వెర్ ఉద్యోగస్థులకు దీటుగా వ్యవసాయం లో లాభాలను పొందవచన్నారు. జిల్లాలోని రైతులు మహిళా సమైక్య సభ్యులు ముందడుగు వేసి కొర్రమీను చేపల పెంపకం చేపట్టి రాష్ట్రానికి చేపల పెంపకంలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆక్వా కనెక్ట్స్ సమస్త వారు కొర్రమీను చేపల పెంపకం, మార్కెటింగ్, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు మహిళలకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన సందేహాల నివృత్తి చేపట్టారు. అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం, సుజాతనగర్ లో స్థాపించిన కొర్రమీను చేపల పెంపకం లో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్ ,జంపన్న చేపడుతున్న చేపల పెంపకం లో వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్, ఆక్వా కనెక్ట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు , ఏపీఎంలు 400 మంది సభ్యులు , తదితరులు, పాల్గొన్నారు.

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15(సాక్ష్యం న్యూస్) తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్ల జాయింట్ యాక్షన్ స్టీరింగ్ కమిటీ సమావేశం

ములుగు జిల్లాలోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీఎస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలు రాజు . అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 206 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్ల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రస్థాయి జేఏసీ సూచనల మేరకు ఈరోజు ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ములుగు జిల్లా నూతన జేఏసీ చైర్మన్ గా పోలురాజు ని కన్వీనర్ గా శ్రీ ఎం. సంపత్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కో కన్వీనర్ గా వేమ్ యాకూబ్ రెడ్డి, డిప్యూటీ కన్వీనర్లుగా కే. జీవన్ కుమార్ ఏ.రవికాంత్, ఏం చైతన్య, కో చైర్మన్లుగా జీ. సమ్మారావు, ఎస్ సతీష్ కుమార్, జి రమేష్. పి నాగరాజు, ఎండి సర్వర్ అహ్మద్, జి ఆదిరెడ్డి, కే లక్ష్మయ్య, సారయ్య, బి యశ్వంత్, వైస్ చైర్మన్లుగా శ్రవణ్, సురేందర్, సిహెచ్ శ్రీనివాస్, ఆర్ రామకృష్ణ, ఫైనాన్స్ సెక్రటరీగా ఏ కుమారస్వామి, పబ్లిసిటీ సెక్రటరీగా రఫిక్, సెక్రటరీలుగా, పి రవి వి రాజేందర్, ఎండి మక్బూల్ పాషా, డాక్టర్ అనిల్ కుమార్, కె.రవీందర్, హట్కర్ సమ్మయ్య, శ్రీరంగం, ఏ మధుసూదన్, ఆర్ నరేందర్, ఎం రవి, కే వాసుదేవా రెడ్డి, పి రామన్న, ఎం అనిల్ కుమార్, జి శ్రీనివాస్, పి. ఉప్ప స్వామి, పి బిక్షపతి, టి దిలీప్ కుమార్, ఎండి రబ్బానీ భాష మొదలవారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జేఏసీ చైర్మన్ పోలురాజు మాట్లాడుతూ ఉద్యోగులకు హక్కుగా రావలసిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే ప్రభుత్వం మంజూరు చేసే విధంగా జెఏసి పక్షాన పోరాడుతానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 13 న్నర లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న 206 సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు, ఉద్యోగులకు కావలసినటువంటి యాభైక శాతం ఫిట్మెంట్ తో పాటు 57 సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా జేఏసీ భాగస్వామ్య సంఘాలు సిద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జేఏసీ భాగస్వామ్య పక్షాలు అందరూ జేఏసీ ఐక్యత కొరకు పనిచేయాలని ప్రతిజ్ఞ చేసి నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

జైన సంధ్యారాణి రమేష్ పెళ్లిరోజు సందర్భంగా అనాథలకు అన్నదాన కార్యక్రమం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగామ రైల్వే స్టేషన్ వద్ద మంగళవారం రోజున నిరాశ్రయులకు అనాథలకు ఒక పూట ఆకలి తీర్చి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ ఈ రోజు పెళ్లి రోజు జరుపుకుంటున్న శ్రీ శ్రీమతి జైనా సంధ్యారాణి రమేష్ గార్లు అమ్మ ఫౌండేషన్ టీం శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం సామాజిక

సేవా కార్యక్రమంలో భాగస్వాములై కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు మాత శిశు కేంద్రంలో ఒక సంవత్సరం పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారని ఇలాంటి పెండ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజలు యువత అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములు కావాలని భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మీ మీ గ్రామాలలో పట్టణాలలో ఇప్పుడున్న యువత పెళ్లిరోజు పుట్టినరోజు సందర్భంగా సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో పిల్లలు జైన శృతి ,నందన్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హరిచంద్రగుప్త, లగిశెట్టి వీరలింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి గారు, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు బింగి నరసింహులు కొత్తపల్లి సుధాకర్ కొత్తపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా. పక్క ప్రణాళికతో త్రాగునీటి సరఫరా

త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి.

త్రాగునీటి సరఫరా,, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం 15 ఏప్రిల్: త్రాగునీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వేసవిలో త్రాగునీటి సరఫరా, ,ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగు నీటి సరఫరా అంశం పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక , నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు , నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. వేసవి కాలంలో

త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి త్రాగునీరు ఇబ్బందులు తొలగించి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని . ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు త్రాగునీరు సరఫరా అవుతున్న హ్యాబిటేషన్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. అవసరమైన మేర సిబ్బందిని నియమించుకొని భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో దారిద్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల బాలుడిని చిదిమేసిన లారీ

నర్సంపేట ఏప్రిల్15(సాక్ష్యం న్యూస్) : పదేళ్ల బాలుడిని లారీ చిదిమేసినదారుణ ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పుల్లయ్య బొడు గ్రామంలో చోటుచేసుకుంది. భూక్య జ్యోతి వెంకన్న లకు ఒక కూతురు, కొడుకు ప్రవీణ్ (10) ఉన్నారు. వీరిది ఇల్లు రహదారి పక్కనే ఉంది. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు గూడూరు నుంచి నెక్కొండ వైపుగా లారీ వేగంగా వస్తుంది. సరిగ్గా పుల్లయ్య బొడు తండా కి చేరుకోగానే రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన లారీ ప్రవీణ్ ని బలంగా ఢీ కొట్టడంతో తల నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సదరు లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పటిదాకా కండ్ల ముందు కదలాడిన కొడుకు విగతజీవిగా పడి ఉండటం తో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు

అమరావతి,ఏప్రిల్15(సాక్ష్యం): వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు- చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ- సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు.
ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ.60 కోట్ల చొప్పున ఐదేళ్లపాటు- దాదాపు రూ.3 వేల కోట్లు- వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరుకావాలని కోరగా.. ఇటీ-వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ-సులు సైతం జారీ చేశారు.

జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తింపు

గుర్తించిన కుటుంబాలకు ఆర్థిక, సామాజిక ప్రణాళిక
జిల్ఆ కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి

విజయవాడ,ఏప్రిల్15(సాక్ష్యం): జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తించిన ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయడం జరుగుతోందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాల నుంచి సమాచారాన్ని సేకరించడంలో జిల్లాస్థాయి అధికారులు.. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ?బంగారు కుటు-ంబాలు-మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఎల్‌డీవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీ-4 విధానం అమల్లో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల సమగ్రాభివృద్ధికి మార్గదర్శులతో అనుసంధానం చేయాల్సిన అవసరముందని, ప్రతి బంగారు కుటుంబ స్థితిగతులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, మార్గదర్శుల నుంచి అవసరమయ్యే వనరుల మద్దతు తదితరాలతో ప్రతి బంగారు కుటుంబానికీ స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో తొలిదశలో గుర్తించిన సచివాలయాల పరిధిలోని 2,260 బంగారు కుటుంబాల్లో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి బంగారు కుటుంబాన్ని సందర్శించి, 18 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకోవాలని, వీటి ఆధారంగా అధికారులు నివేదికలు రూపొందించి, సమర్పించాలన్నారు. డీఎల్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, పక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. తర్వాతి దశలో తలసరి ఆదాయం (పీసీఐ), జిల్లా స్థూల రాష్ట్రోత్పత్తి (జీడీడీపీ), ప్రతి రంగంలోనూ స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్‌డీవో నిర్మల, తిరువూరు డీఎల్‌డీవో శ్యామల తదితరులు హాజరయ్యారు.

ఎపిలో ప్రత్యేక ఉపాధ్యాయపోస్టుల భర్తీ

2,260 ప్రత్యేక టీచర్ పోస్టులకు ఉత్తర్వులు

అమరావతి,ఏప్రిల్15(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో 2,260 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను సృష్టిస్తూ, ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడనుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం, 1136 ఎస్జీటీ- (స్పెషల్ గ్రేడ్ టీ-చర్) పోస్టులు ప్రాథమిక స్థాయిలో భర్తీ చేస్తారు. అలాగే, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను సెకండరీ స్థాయిలో నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు ఆటిజం, మానసిక వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు విద్యను బోధించడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ- ద్వారా ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేయబడనుంది. ఈ పక్రియ ద్వారా, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ నియామక పక్రియలో అభ్యర్థుల విద్యా అర్హతలు, అనుభవం, ప్రత్యేక అవసరాలపై అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఎంతో కీలకం. ఈ ఉపాధ్యాయులు, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అర్థం చేసుకుని, వారికి అనుకూలమైన పాఠ్యక్రమాలను రూపొందిస్తారు. వారు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, సమాజంలో సమానంగా ఉండేందుకు గల అవసరమైన నైపుణ్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడానికి తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయంగా చెప్పవచ్చు. విద్యా రంగంలో సమానత్వాన్ని ప్రోత్సహించడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం ద్వారా, ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమగ్రతను పెంచాలని ఆశిస్తోంది. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి దోహదపడనుంది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉంటు-ంది. ఈ నిర్ణయం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలను అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తోంది.

తిరుపతి గోశాలపై అసత్య ప్రచారం

అమరావతి,ఏప్రిల్15(సాక్ష్యం): తిరుపతి ఆధ్యాత్మికంగా చాలా సున్నితమైన ప్రదేశమని, కానీ అక్కడా విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్వీ గోశాలలో ఆవులు మృతిచెందాయంటూ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. క్యాబినెట్ భేటీ అనంతరం హోంమంత్రి మీడియాతో మాట్లాడారు. గతంలోనూ పింక్ డైమండ్ అని చెప్పి ప్రభుత్వంపై బురదజల్లారని అనిత ఆగ్రహించారు. చివరికి విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పుకొచ్చారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ కొందరు పాస్టర్ల ముసుగులో మాట్లాడకూడని మాటలు మాట్లాడారని దుయ్యబట్టారు. మతసామరస్యాన్ని దెబ్బతీయడానికి చాలా ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల విద్యార్థులు పరీక్షలకు ఆలస్యం అయ్యారనే వార్తలో నిజం లేదని తేల్చి చెప్పారు.

నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే

ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ,ఏప్రిల్15(సాక్ష్యం): రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్య మైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.

రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరతత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు.

ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం

రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం

రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం

నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత

విశాఖలో ఐటి విస్తరణకు పెద్దపీట

టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు

30 మెగావాట్ల సామర్థంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం

ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

అమరావతి,ఏప్రిల్15(సాక్ష్యం): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్రైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖలోని ఐటీ-హిల్ -3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ÷-లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ- నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్దిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం.
గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ- సెక్టార్ కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సరళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో - క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాజ్యసభ లో వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేసి.. బయటకు వచ్చి డబుల్ స్టాండ్ రాజకీయం చేశారని దుయ్యబట్టారు. డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి టీటీడీపై మాట్లాడతారు... భూమన చరిత్ర ఎవరికి తెలియదు.. ఆయన నాస్తికుడు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో గోవులు చనిపోవడంపై నిన్న టీటీడీ ఈవో వివరించారిన తెలిపారు మంత్రి నిమ్మల. ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. తితిదే ఛైర్మన్‌గా పని చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. తితిదేపై బురద జల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తితిదేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవో శ్యామలరావు కూడా చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ అంశంపై కొందరు కుట్రలు పన్ని ఆరోపణలు చేశారు. సీసీటీ-వీ ఫుటేజీలను బయటపెట్టేసరికి నోళ్లు మూసుకున్నారని అనిత అన్నారు.

రాజధానికి మళ్లీ భూముల సేకరణ

ఇప్పటికే 33 వేల ఎకరాలు సేకరించారు
మరిన్ని భూములు అంటే రైతుల నడ్డి విరవడమే
చంద్రబాబు తీరును తప్పుపట్టిన వడ్డే శోభనాద్రి

విజయవాడ,ఏప్రిల్15(సాక్ష్యం): రాజధాని కోసం మరిన్ని భూములు సేకరించాలన్న ప్రభుత్వం తీరును మాజీమంత్రి వడ్డేశోభనాద్రీశ్వరరావు తప్పుపట్టారు. ఇంకా రైతులు తమ భూములను వదులుకోవాలా అని ప్రశ్నించారు. సిఎం చంద్రబాబు ఈ ఆలోచనను విరమించుకోవాలన్నారు. రాజధాని అమరావతి కోసం ఇప్పటికే 33 వేల ఎకరాలు తీసుకున్నారని మాజీ ఎంపీ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ప్రభుత్వ భూములు కలిపి 58 వేల ఎకరాలు ఉన్నాయని చెప్పారు. హై కోర్టు పరిపాలన భవనాలు, అసెంబ్లీ ,మండలి భవనాలు ఇప్పటికే నిర్మాణాలు జరిగాయని గుర్తుచేశారు. కొత్తగా అదనంగా 44 వేల ఎకరాలు సమీకరించాలని ప్రభుత్వం చూస్తోందని అన్నారు. ఇప్పటికీ తీసుకున్నా భూములు చాలవా.. ఇంకా కావాలనే ధోరణిలో ప్రభుత్వం ఉందని అన్నారు. వివిధ బ్యాంకుల రూ. 33 వేల కోట్ల రూపాయలు అమరావతికి రుణాలు మంజూరు చేశాయని మాజీ ఎంపీ వడ్డే శోభానాద్రీశ్వరరావు చెప్పారు. ఇంకా రూ. 69 వేల కోట్ల రుణాలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని మాజీ ఎంపీ వడ్డే శోభానాద్రీశ్వరరావు అన్నారు. రెండు కళ్ల సిద్ధాంతం పేరుతో గతంలో ఆంధ్రప్రదేశ్ విభజనకు దోహదం చేశారని చెప్పారు. విభజన జరిగాక అనుభవజ్ఞుడని చంద్రబాబుకు ప్రజలు పట్టం కట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్ తీరుతో నష్టం

కలిగినా...విభజన చట్టంలో ప్రత్యేక హోదా, లోటు- బడ్జెట్ పూర్చటం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు వంటి అంశాలు పొందుపరిచారని అన్నారు. మన దురదృష్టం మోదీ ప్రభుత్వం విభజన హామీలను గతంలో విస్మరించిందని మాజీ ఎంపీ వడ్డే శోభానాద్రీశ్వరరావు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నా చంద్రబాబు సరైన పోరాటం చేయలేదని మాజీ ఎంపీ వడ్డే శోభానాద్రీశ్వరరావు అన్నారు. చంద్రబాబు తప్పిదాలతో గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తారని చెప్పానని అలాగే వచ్చారని గుర్తుచేశారు. జగన్ పాలన అంతా అరాచకంగా, టీడీపీ కార్యకర్తలపై దాడులు, కేసులు వేధింపులతో సాగిందని విమర్శించారు. చంద్రబాబు మళ్లీ పాత ధోరణిలోనే కొనసాగుతున్నారని, కార్పొరేట్‌లకు పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. దీంతో మళ్లీ ప్రమాదం వచ్చే అవకాశముందని అన్నారు. ఇప్పటికే 58 వేల ఎకరాలు రాజధాని అమరావతికి భూమి ఉందని, మళ్లీ 44 వేల ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయటానికా అని నిలదీశారు. పేద ప్రజలకు కావాల్సింది మౌలిక వసతులు , మెట్రో రైలు కాదన్నారు. చంద్రబాబు ఆలోచనా విధానంలో మార్పు రావాలని.. ఏ పని ఎప్పుడనే ప్రాధాన్యతలో మార్పు రావాలని వడ్డే శోభానాద్రీశ్వరరావు హితవు పలికారు.

అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

అమరావతి,ఏప్రిల్15(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి పునఃనిర్మాణంపై పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డ

వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా

నర్సంపేట ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్) : వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని బీఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు చేతికందిన పంటలు నష్టపోయి పది రోజులు కావస్తున్న అధికారులు పంట నష్ట సర్వే చేయకపోవడం దారుణమని అన్నారు. పాకాల ఆయకట్టు తుంగబంధం , సంగె%శీ%-1,2 , జాలుబంధం రైతులు రెండు సార్లు వడగండ్ల వానలు, ఈదురుగాలులతో పూర్తిగా నష్టపోయారని అన్నారు. రైతులు పూర్తిగా నష్టపోయామని , అధికారులు వచ్చి నష్టాన్ని చూడాలని మొత్తుకున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు మొద్దునిద్రలో ఉన్నారని విమర్శించారు. నర్సంపేట ఎమ్మెల్యే, స్థానిక అధికార పార్టీ నాయకులు సైతం పంట నష్టపోయిన రైతులను పరామర్శించకపోవడం దుర్మార్గమని అన్నారు.

నష్టపోయిన రైతుకు ఎకరాకు బజాప్తుగా 25 వేల రూపాయలు పరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఖానాపురం మండలంలో 50 శాతం పంటల నష్టపోతే 145 ఎకరాలు మాత్రమే నష్టం జరిగిందని వ్యవసాయ అధికారి ప్రభుత్వానికి ప్రాథమిక రిపోర్ట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. తప్పుడు నివేదికలతో రైతులను నిండా ముంచుతున్న మండల వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పరిహారం

అందించలేకనే స్థానిక ఎమ్మెల్యే , అధికార పార్టీ నాయకులు , ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై రైతులను నిండా ఉంచుతున్నారని ఎద్దేవా చేశారు. నష్టపోయిన పంటలను బేషరతుగా రెండు రోజుల్లో సర్వే పూర్తి చేసి రైతులకు పరిహారం అందించేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. ధర్నా కార్యక్రమంతో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ఎస్.ఐ రఘుపతి తహశీల్దార్ తో మాట్లాడించడంతో రెండు రోజుల్లో సర్వే చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని తెలపడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు , సొసైటీ డైరెక్టర్లు , రైతులు , మాజీ రైతు బంధు కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభనువిజయవంతం చేయాలి

జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగాం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, అనుసారం మేరకు. మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య ఆదేశాల మేరకు రజతోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 27 తేదీన జరగబోయే కేసీఆర్ గారి భారీ బహిరంగ సభకు సన్నాహక సమావేశంలో మంగళవారం

రోజున రఘునాథపల్లి మండలోని వెల్ది, అశ్వరావుపల్లి , గ్రామంలో ముఖ్యఅతిథిగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ గారు.%ఉ% రాష్ట్ర నాయకులు గూడ కిరణ్ కుమార్. ముఖ్య అతిథిగా పాల్గొని సభకు అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు రావాలని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దగోని యాదగిరి , మాజీ ఎంపీటీసీ శాగా నాగరాజు,%ూజవీ% మాజీ డైరెక్టర్ శివరాత్రి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాగా సురేష్, సంఘీ రాజు, ఇల్లందుల శ్రీకాంత్, గ్రామ నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేయగలరు.

ఏసిబి వలలో అవినీతి అధికారి

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ శేరిలింగంపల్లి జోనల్ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ ఏసీబీ రైడ్స్ తో మిగతా విభాగాల అధికారులు పరారు

శేరిలింగంపల్లి సాక్ష్యం : ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం పట్టుబడింది. శేరిలింగంపల్లి జోనల్ జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ రూ. 70 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం మధ్యాహ్నం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ డి.ఎస్.పి శ్రీధర్ ఆధ్వర్యంలో సోదాలు చేపట్టింది. అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గత కొంతకాలంగా చాంద్రాయణ గుట్ట సర్కిల్ లో అర్బన్ బయోడైవర్సిటి విభాగం ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్నారు. చాంద్రాయణ గుట్ట సర్కిల్ పనికి సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద రూ. 2 లక్షల 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. కాగా ఇదివరకే రూ. 1 లక్ష 50 వేలు పలు దఫాలుగా తీసుకున్నాడు. ఒప్పందం ప్రకారం మిగతా రూ. 50 వేలు ఇచ్చేందుకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి రావాలని సూచించాడు. దీంతో కాంట్రాక్టర్ శ్రీనివాస్ తెలిపిన విధంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని ఛాంబర్ కు వచ్చాడు. కాంట్రాక్టర్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు శ్రీనివాసుని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డి.ఎస్.పి శ్రీధర్ తెలిపారు.

ఏసీబీ రైడ్స్ తో మిగతా విభాగాల అధికారులు పరారు...

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని అర్బన్ బయోడైవర్సిటీ విభాగం అధికారి పై ఏసీబీ రైట్స్ జరగడంతో, జోనల్ కార్యాలయంలోని మిగతా విభాగాల అధికారులు పరారయ్యారు. ఉదయం 12 గంటల నుంచి అన్ని విభాగాల అధికారులు కార్యాలయంలో లేకపోవడంతో కుర్చీలు కాలిగా దర్శనమిచ్చాయి. అధికారులు అందుబాటులో లేకపోవడంతో పనుల పైన విచ్చేసిన ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఏదో ఒక అధికారిపై ఏసీబీ దాడులు జరిగితే మిగతా అందరూ వీధిల నుంచి తప్పించుకుని వెళ్లడంపై సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఏసీబీ దాడులకు భయపడే అధికారులు పారిపోయారంటూ పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి.

చిరంజీవి అన్విక శ్రీని ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ జిల్లాదేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత ఉమేష్-అనూష దంపతుల కూతురు అన్విక శ్రీ రెండవ జన్మదిన వేడుకను వారి ఇంటి వద్ద నిర్వహించగా ఆ జన్మదిన వేడుకలో పాల్గొని చిరంజీవి అన్విక శ్రీని ఆశీర్వదించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ షబ్బీర్, ఉప్పుల అనిల్ కుమార్, తోటకూరి రమేశ్,ఫత్తేపురపు శేఖర్,చింత ఉపేందర్,జిలుకర కిషన్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) : భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై తహసీల్దార్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణిలు పాల్గొని భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందు భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూభారతి చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం

చేశారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశించారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించడమైనది. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి మరియు సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపర్డెంట్లు పాల్గొన్నారు.

తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

బ్యూరో చీఫ్ వరంగల్ ఏప్రిల్ 15 తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటించింది.రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్,కార్యదర్శి ప్రమోద్ కుమార్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్ జాతీయ నాయకులు యాంసాని శ్రీనివాస్, జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, రడపాక ప్రదీప్ దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు పూలమాలలు వేసి మద్దతు ప్రకటించారు.అనంతరం మాట్లాడుతూ ఎంతో కాలంగా రెండు పడక గదుల ఇళ్ల కోసం ఎదురు చూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలింది.అసెంబ్లీ ఎన్నికలకు ముందే తూర్పు పరిధిలోని అర్హులందరికీ కేటాయిస్తున్నట్లు బిల్డప్ ఇచ్చి తర్వాత తుస్సుమనిపించారు.అప్పటి మంత్రి కేటీఆర్ తో ప్రారంభోత్సవం చేయించడంతోపాటు కొందరికి ఇళ్లను కేటాయించిన అధికారులు,నాయకులు ఆ

తర్వాత చేతులెత్తేశారు.అయితే నాయకుల మెప్పుకోసం ఇళ్ల కేటాయింపులో జాప్యం తగదంటూ సూచించారు.జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా నిలిచారు.పాత్రికేయులతోపాటు వారు కూడా కొద్ది సేపు దీక్షలో పాల్గొన్నారు. తూర్పు జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని కోరారు.అయితే నిర్వహణ లేకపోవడంతో రెండు పడక గదుల ఇండ్లు పోకిరీలు,మందుబాబులకు అడ్డాగా మారాయి.అందులో ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేయడంతో పాటు కిటికీలు,తలుపులు ఎత్తుకుపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ తో ఎన్నో సంవత్సరాల కాలంగా పోరాటం చేస్తున్న వరంగల్ తూర్పు జర్నలిస్టులకు దేశాయిపేట డబుల్ బెడ్ గృహాలు కేటాయించాలన్న న్యాయమైన డిమాండ్ నెరవేరేందుకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సహకారం అందజేస్తుందని చెప్పారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని,ఎల్లప్పుడూ జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాకుండా ఎక్కడి వరకు అయినా వెళ్లి కొట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల నిరాహార దీక్ష రెండో రోజు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ మాట్లాడుతూ పార్టీలు మారిన,పాలకులు మారిన, మారని జర్నలిస్టుల పరిస్థితి.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన యొక్క నిధులు,కేంద్ర నిధులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి మేము కట్టించామని గొప్పగా చెప్పుకుంటున్నారు,కేంద్ర ప్రభుత్వ నిధులను ఈ రకంగా నిర్లక్ష్యం చేయడం సరికాదు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో గొప్పలు చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో జర్నలిస్టులకు కేటాయించినట్టు గొప్పగా చెప్పిన అప్పటి ఎమ్మెల్యే నరేందర్ పనితీరు విషయంలో శూన్యం.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి జర్నలిస్టులను చిన్నచూపు చూస్తూ వారికి కేటాయించకపోగా వారు చేస్తున్న నిరాహార దీక్షపై ఎటువంటి స్పందన లేకపోవడం వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే విషయం.అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాల వలన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు ప్రస్తుతం మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు

ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడురి కరుణాకర్, కార్యదర్శి ప్రమోద్ కుమార్,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్,జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, రడపాక ప్రదీప్ సీనియర్ పాత్రికేయులు జక్కు విజయ్ సూర్య ప్రకాశ్ ఈనాడు చిన్న బాబు సాక్షి టి నరేష్ సోటాల హరి టి వీ 9 పెరుమాళ్ళ మధు టీవీ 5 బండి రవి అజయ్ ఫోటో జర్నలిస్ట్ లు దాసరి శ్రీనివాస్ మాషుక్ ఇంద్ర రెడ్డి శ్రీహరి కమాటం వేణు జన్ను శ్యామ్ అశోక్ శంకర్ తదితర నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) : వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన వరంగల్ పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ

లోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ దేశాల సుందరీమణులకు కాళోజి కళాక్షేత్రం దగ్గర చేయాల్సిన స్వాగత ఏర్పాట్లు, కార్యక్రమాలు, పాల్గొనే వీఐపీలు, ఎంపిక చేయాల్సిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు, బతుకమ్మ ఆటపాట, పోలీస్ బందోబస్త్, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొననున్న వారిలో 30మంది మే 14న వరంగల్ పర్యటన కు వస్తున్న దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి వరంగల్ చారిత్రక, వారసత్వ విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ కు పర్యాటక, వాణిజ్య అభివృద్ధి తోడ్పాటు కు దోహదపడుతుందన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ శివాజీ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఈవెంట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించక తప్పదు

సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి రెడ్డి.

నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసింది ఏమీ లేదు

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

2వ రోజు దీక్షా శిబిరానికి మద్దతు తెలిపిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి అజయ్ సారథి రెడ్డి

సాక్ష్యం న్యూస్, ఏప్రిల్ 15 తొర్రూరు ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గత పాలకుల వలె తగిన మూల్యం చెల్లించక తప్పదని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి రెడ్డి, నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసింది ఏమీ లేదని.. కనీసం భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ ఉన్నప్పుడు సాంక్షన్ చేసిన పనులను సైతం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడా కొద్ది రోజుల్లోనే ప్రజలు



గమనించారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద 2వ రోజు దీక్ష శిబిరాన్ని సందర్శించిన విజయ్ సారథి రెడ్డి గత రెండు సంవత్సరాల నుండి ప్రజా సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి ఆందోళన కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. 100 పడకల ఆసుపత్రి, సబ్ ట్రెజరరీ ఆఫీస్, తొర్రూరు ప్రధాన రహదారి డ్రైనేజీ సిసి రోడ్డు తదితర సమస్యలు ప్రజా సమస్యలని నేటి ఎమ్మెల్యే గుర్తించాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ చేయడానికి యుద్ధ ప్రాతిపదికన పూనుకోవాలని అన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రజా పోరాటంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కో-కన్వీనర్ కొత్తపల్లి రవి నేటి దీక్ష శిబిరాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట కమిటీ ప్రారంభించిన రెండవ రోజు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపిన అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మేము చేసిన అభివృద్ధి తప్ప నేటి పాలకులు అభివృద్ధి గురించి మాట్లాడటం లేదని తెలిపారు.రాజకీయాలకతీతంగా ఈ సమస్యను పరిష్కరించడానికి చొరవ చూపాలని అందుకు మా పార్టీ మద్దతు ఉంటుందని ప్రకటించారు. రెండవ రోజు దీక్షకు కూర్చున్న వారిలో పోరాట కమిటీ కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు, పోరాట కమిటీ నాయకులు బంధు నారాయణ,హెూమ బిక్షపతి,ముంజంపల్లి వీరన్న, ఎండి యాకూబ్, అలకుంట్ల సాయిలు,బందు మహేందర్, గూడేల్లి ఎల్లయ్య,సోమిరెడ్డి, వెంకట్ నారాయణ,గుండాల సోమ నరసయ్య,మంగళపల్లి మధు,తదితరులు పాల్గొన్నారు.

గోళ్ల అందానికి.. ఆరోగ్యానికి..!



గోళ్లు అందాన్ని పెంచడం మాటెలా ఉన్నా.. అవి పరిశుభ్రంగా లేకపోతే మాత్రం వివిధ అనారోగ్యాల్ని మోసుకొస్తాయంటున్నారు నిపుణులు. అందుకే వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే అటు గోళ్ల అందమూ ఇనుమడిస్తుంది.. ఇటు ఆరోగ్యంగానూ ఉండచ్చు.. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..

గోళ్లు అందాన్ని పెంచడం మాటెలా ఉన్నా.. అవి పరిశుభ్రంగా లేకపోతే మాత్రం వివిధ అనారోగ్యాల్ని మోసుకొస్తాయంటున్నారు నిపుణులు. అందుకే వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే అటు గోళ్ల అందమూ ఇనుమడిస్తుంది.. ఇటు ఆరోగ్యంగానూ ఉండచ్చు.. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..

తేమనందించాలి!

మానిక్యూర్‌లో భాగంగా గోళ్లను ట్రిమ్ చేయడం, షేప్ చేయడం, మర్దన చేయడం, పాలిష్ వేసుకోవడం.. ఇవన్నీ ఎలాగైతే కచ్చితంగా పాటిస్తామో.. అలాగే గోళ్లకు తేమనందించడమూ ముఖ్యమే అంటున్నారు నిపుణులు. ఇందుకోసం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్లు/నూనెలు దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి నెయిల్ క్యుటికల్ దగ్గర్నుంచి బయటివైపు నెమ్మదిగా, మృదువుగా మసాజ్ చేయాల్సి ఉంటుంది. తద్వారా ఏ కాలంలోనైనా గోళ్లు పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇన్ఫెక్షన్ల బెడదా ఉండదు.

పాలిష్ మంచిదే!

నెయిల్ పాలిష్‌లో ఉండే వివిధ రకాల రసాయనాలు గోళ్ల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయనుకుంటారు కొందరు. కానీ ఈ భావన సరికాదట! ఎందుకంటే.. పదే పదే చేతులు నీళ్లలో తడవడం, ఇతర పనుల రీత్యా.. గోళ్లపై ప్రతికూల ప్రభావం పడకుండా నెయిల్ పాలిష్ రక్షణ కవచంలా పనిచేస్తుందని చెబుతున్నారు నిపుణులు. అంతేకాదు.. నిర్ణీత వ్యవధుల్లో దీన్ని తొలగించుకోవడం, ఇందుకోసం ఎసిటోన్ రహిత నెయిల్ పాలిష్ రిమూవర్‌ని ఉపయోగించడం శ్రేయస్కరం అని చెబుతున్నారు. అలాగే పాలిష్ ఎక్కువ రోజులు మన్నాలంటే.. ఇంటి పనులు, గార్డెనింగ్ పనులు చేసే క్రమంలో గ్లోవ్స్ ధరించడమూ ముఖ్యమే!

అందుకోసం పది నిమిషాలు!

రోజూ మనం ఎన్నో రకాల పనులు చేస్తుంటాం.. ఈ క్రమంలో చేతుల్ని శుభ్రం చేసుకున్నంత శ్రద్ధగా గోళ్లను క్లీన్ చేసుకోం. ఈ నిర్లక్ష్యమే వివిధ రకాల వైరల్ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. అందుకే గోళ్లను తరచూ శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు. ఈ క్రమంలో ఒక బౌల్‌లో నీళ్లు తీసుకొని అందులో టీస్పూన్ బేకింగ్ సోడా, టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమంలో గోళ్లను పది నిమిషాల పాటు ముంచి ఉంచాలి. ఆపై నెయిల్ క్లీనింగ్ బ్రష్‌తో మృదువుగా రుద్ది శుభ్రం చేస్తే వాటిలో ఇరుక్కున్న సూక్ష్మ క్రిములు, మురికి సమూలంగా తొలగిపోతాయి.

'బయోటిన్' తప్పనిసరి!

మనం చేసే పనులే కాదు.. తీసుకునే ఆహారం కూడా గోళ్ల ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో బయోటిన్ (బి విటమిన్) అధికంగా ఉండే ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. గుడ్డులోని పచ్చసొన, నట్స్, గింజలు, చిలగడ దుంప, పుట్టగొడుగులు, అరటిపండ్లు, బ్రకలీ.. వంటి వాటిలో బయోటిన్ పుష్కలంగా లభిస్తుంది. అవసరమైతే నిపుణుల సలహా మేరకు దీన్ని సప్లిమెంట్స్ రూపంలోనూ తీసుకోవచ్చు.

ఇవి కూడా!

తడిసిన ప్రతిసారీ చేతుల్ని ఎలాగైతే పొడిగా తుడుచుకుంటామో.. గోళ్లనూ అలాగే పొడిగా తుడుచుకోవాలి. ఆపై మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి!
పదే పదే గోళ్లు కొరకడం వల్ల గోళ్లు డ్యామేజ్ అవడంతో పాటు వాటిలోని మురికి కడుపులోకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ అలవాటు మానుకోవడమే మంచిదంటున్నారు నిపుణులు.
సాధారణంగా మన ఇళ్లలో అందరం ఒకే నెయిల్ కట్టర్/నెయిల్ క్లిప్ ఉపయోగించడం అలవాటు. కానీ దీనివల్ల క్రిములు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అందుకే ఎవరి కట్టర్ వారికి వేరుగా ఉండడమే మేలంటున్నారు. ఒకవేళ ఉపయోగించాల్సి వస్తే గోరువెచ్చటి నీటిలో ముందుగా కట్టర్‌ను శుభ్రం చేసి పొడిగా తుడిచిన తర్వాతే వాడడం ఉత్తమమని చెబుతున్నారు.ఇలా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇన్ఫెక్షన్లు వేధిస్తున్నా, గోళ్ల రంగు మారినా, పొడిబారిపోయినట్లు అనిపించినా.. నిపుణుల్ని సంప్రదించి సరైన చికిత్స తీసుకోవడం మంచిది.

జుట్టుకు జీవం పోస్తాయిని!

జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా, అలల మాదిరిగా.. ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్‌స్టైలింగ్ టూల్స్ ఉపయోగిస్తున్నారు. అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించచ్చు.. కానీ వీటి నుంచి వెలువడే అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బ తింటుందని చెబుతున్నారు నిపుణులు.జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా, అలల మాదిరిగా.. ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు మార్కెట్లో దొరికే వివిధ రకాల హెయిర్‌స్టైలింగ్ టూల్స్ ఉపయోగిస్తున్నారు. అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించచ్చు.. కానీ వీటి నుంచి వెలువడే అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బ తింటుందని చెబుతున్నారు నిపుణులు. చివర్లు చిట్లిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, గడ్డి లాగా తయారవడం, తెగిపోవడం.. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అయితే ఇలా వేడి కారణంగా దెబ్బతిన్న జుట్టును తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవాలంటే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

కొబ్బరి నూనె మాస్క్‌తో..!

తేమ కోల్పోయి పొడిబారిన జుట్టును తిరిగి రిపేర్ చేయడానికి కొబ్బరినూనె చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఇది జుట్టు కోల్పోయిన తేమను తిరిగి అందించి వెంట్రుకలు కుదుళ్ల నుంచి బలంగా పెరిగేలా చేస్తుంది. ఇందుకోసం.. ఒక టేబుల్‌స్పూన్ ఆర్గాన్ ఆయిల్, రెండు టేబుల్‌స్పూన్ల కొబ్బరి నూనెలో.. ఒక విటమిన్ 'ఇ' క్యాప్సూల్, కొద్దిగా షియా బటర్ వేసి.. వీటన్నింటినీ బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి గంట తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేయడం వల్ల వేడి వల్ల డ్యామేజ్ అయిన జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటుంది.. ఈ చిట్కా జుట్టు రాలడాన్ని తగ్గించడంలోనూ సమర్థంగా పనిచేస్తుంది.

మీది కర్లీ హెయిరా?

ఉంగరాల జుట్టున్న వారి వెంట్రుకలు సాధారణంగానే పొడిబారినట్లుగా, గడ్డిలాగా కనిపిస్తాయి. అలాంటి వారు తమ జుట్టుకు హీటింగ్ ఉత్పత్తుల్ని వాడితే అది మరింత డ్యామేజ్ అవుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఎప్సం సాల్ట్ చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం.. కండిషనర్, ఎప్సం సాల్ట్.. రెండింటినీ సమపాళ్లలో తీసుకొని కొద్దిగా వేడిచేయాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ మిశ్రమాన్ని కుదుళ్లు, జుట్టుకు పట్టించాలి. ఆపై అరగంట పాటు అలాగే ఉంచుకొని.. చల్లటి నీళ్లతో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కా వల్ల పొడిబారిన కుదుళ్లు, జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటాయి.

కెఫీన్‌తో రిపేర్!

బ్లో డ్రయర్స్, ఇతర హెయిర్‌స్టైలింగ్ టూల్స్ వల్ల జుట్టు చిక్కులు కడుతుంది. ఇలాంటి జుట్టును రిపేర్ చేయడం టీతోనే సాధ్యమంటున్నారు నిపుణులు. ఇందుకోసం ముందుగా.. కొన్ని తేయాకులు/టీ పొడిని నీటిలో వేసి మరిగించాలి. ఈ మిశ్రమం చల్లారాక జుట్టు, కుదుళ్లపై నుంచి పోసి.. ఆపై జుట్టుకు టవల్ చుట్టేయాలి. ఇలా ఇరవై నిమిషాల పాటు ఉంచుకొని ఆపై చల్లటి నీటితో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ టీ మిశ్రమంలోని కెఫీన్ జుట్టుకు, కుదుళ్లకు సహజసిద్ధమైన తేమను అందిస్తుంది. తద్వారా జుట్టు సిల్కీగా తయారై.. చిక్కులు కట్టకుండా జాగ్రత్తపడచ్చు.

ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట!

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

వాటిని మారుస్తున్నారా?

దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కానీ ఈ నిర్లక్ష్యమే మొటిమలు రావడానికి ప్రధాన కారణమవుతుందంటున్నారు నిపుణులు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం.. తప్పనిసరి! అలాగే ఒకరు ఉపయోగించిన దిండ్లు మరొకరు వాడకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే. ఫలితంగా మొటిమల సమస్యకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

మేకప్ తొలగించుకోకపోయినా..!

నిద్రించే సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయులు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితంగా సౌందర్యం ఇనుమడిస్తుంది. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే.. నిద్రపోయే ముందు చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమంది ఓపిక లేదనో, నిర్లక్ష్యంతోనో.. మేకప్ తొలగించకుండా లేదంటే పైపైన తొలగించుకొని నిద్రపోతారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. కాబట్టి ఈ సమస్య రాకుండా ఉండాలంటే.. మేకప్ పూర్తిగా తొలగించుకున్నాకే నిద్రపోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగై.. మేను కాంతివంతంగా మారుతుందంటున్నారు.

చిన్న వయసులోనే ముడతలు.. ఎందుకిలా?

వయసు పెరిగే కొద్దీ చర్మం ముడతలు పడడం సహజమే! అయితే కొంతమందికి చిన్న వయసులో ఉండగానే ముఖంపై ముడతలు, గీతలు కనిపిస్తుంటాయి. మరీ ముఖ్యంగా నుదుటి మీద కనిపించే గీతల కారణంగా చాలామంది అసౌకర్యంగా ఫీలవుతుంటారు. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు. వయసు పెరిగే కొద్దీ చర్మం ముడతలు పడడం సహజమే! అయితే కొంతమందికి చిన్న వయసులో ఉండగానే ముఖంపై ముడతలు, గీతలు కనిపిస్తుంటాయి. మరీ ముఖ్యంగా నుదుటి మీద కనిపించే గీతల కారణంగా చాలామంది అసౌకర్యంగా ఫీలవుతుంటారు. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.

కారణాలేమిటి?

సాధారణంగా వయసు పెరిగే కొద్దీ చర్మం పొడిబారి మృదుత్వాన్ని కోల్పోతుంది. ఈ ప్రభావంతో నుదుటిపై సన్నని గీతలు ఏర్పడడంతో పాటు కళ్ల చుట్టూ ఉండే చర్మం ముడుచుకుపోతుంది. అయితే కొంతమందికి చిన్న వయసులోనే నుదుటిపై గీతలు, ముడతలు కనిపిస్తుంటాయి. వాటిని 'ప్రిమెచ్యూర్ రింకిల్స్' అంటారు.
బాగా తెల్లగా ఉన్న వారిలో, చర్మం పల్చగా ఉన్న వారిలో ఇవి చిన్న వయసులోనే మొదలవుతాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఎండలో ఎక్కువగా తిరిగే వారిలో, కొందరిలో వంశపారంపర్యంగానూ ఈ సమస్యలు ఎదురవుతాయట!
ఇక చాలామంది చీటికీ మాటికీ నుదురు చిట్లిస్తుండడం, అదే పనిగా కనుబొమ్మల్ని పైకి ఎగరేయడం వంటివి చేస్తుంటారు.. అలాంటివారిలోనూ ఇవి పిన్న వయసులోనే వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అలాగే పొడి చర్మతత్వం ఉన్న వారు, సౌందర్య పద్ధతుల్లో భాగంగా తరచూ బ్లీచ్ వాడే వారిలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుందట!

సహజ చిట్కాలతో..

ఈ సమస్యకు కొన్ని చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ, పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటించడం ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా దీన్ని నివారించుకోవచ్చంటున్నారు సౌందర్య నిపుణులు.

తగినన్ని నీళ్లు తాగాలి!

శరీరానికి సరిపడా నీటిని తీసుకోకపోతే చర్మం పొడిబారే ప్రమాదముంది. ఫలితంగా నుదుటి మీద పెద్ద పెద్ద గీతలు, ముడతలు ఏర్పడతాయి. దీంతో పిన్న వయసులోనే వయసు మళ్లిన వారిలా కనిపిస్తారు. ఈ సమస్య పెరగకుండా ఉండాలంటే తగినన్ని నీళ్లు తాగాలి. అలాగే వర్కవుట్లు చేసేవారు త్వరగా డీహైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉంది కాబట్టి అలాంటి వారు మరింత ఎక్కువగా నీళ్లు తాగాలి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు, నిమ్మరసం, ఇతర పండ్ల రసాలను కూడా తీసుకోవచ్చు.

బయటికి వెళ్లే ముందు..

చర్మంపై ఎండ ఎక్కువగా పడితే కొలాజెన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫలితంగా నుదుటి మీది చర్మం కమిలిపోయి నల్లగా మారుతుంది. దీంతో ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ఎండలోకి వెళ్లే ముందు తప్పనిసరిగా సన్‌స్క్రీన్ లోషన్ అప్లై చేసుకోవాలి. ఇక కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని సంరక్షిస్తాయి. అంతేకాదు.. నుదుటి మీది ముడతలు కనిపించకుండా చేస్తాయి. అందుకే కలబందతో చేసిన ప్యాక్స్ వేసుకోవడం మంచిది.

ఒత్తిడికి దూరంగా!

విపరీతమైన ఆందోళన, ఒత్తిడి వల్ల కూడా నుదుటిపై ముడతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అందుకే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో పెట్టుకోవచ్చు. ఈ క్రమంలో యోగా, మెడిటేషన్, వర్కవుట్లను రోజూ సాధన చేయాల్సి ఉంటుంది. సంపూర్ణ పోషకాహారం తీసుకోవడంతో పాటు రోజూ ఏడెనిమిది గంటలు ఎలాంటి అంతరాయం లేకుండా నిద్రపోవాలి.

వీటిని రోజూ వాడకూడదట..!

తమ సౌందర్య పోషణలో రకరకాల ఉత్పత్తులను భాగం చేసుకుంటారు అమ్మాయిలు. అయితే కొన్ని ఉత్పత్తులను రోజూ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల కంటే హానే ఎక్కువగా ఉంటుందంటున్నారు సౌందర్య నిపుణులు. ఇంతకీ ఆ ఉత్పత్తులేంటి? వాటి వల్ల తలెత్తే సమస్యలేంటి? తెలుసుకుందాం రండి..

డ్రై షాంపూ, ప్రైమర్, మెడికేటెడ్ లిప్‌బామ్, డీప్ కండిషనర్, ప్రొటీన్ అధికంగా ఉండే కేశ సంబంధిత ఉత్పత్తులు, ఎక్స్‌ఫోలియేటింగ్ ఉత్పత్తులు.. ఇలా చెప్పుకుంటూ పోతే అమ్మాయిలు సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే ఉత్పత్తుల జాబితా పెద్దదే! అయితే కొన్ని ఉత్పత్తులను మాత్రం రోజూ ఉపయోగించడం అంత శ్రేయస్కరం కాదంటున్నారు సౌందర్య నిపుణులు.

స్క్రబ్..

స్క్రబ్ చేయడం వల్ల చర్మంపై పేరుకొన్న మృతకణాలు, మలినాలు.. తొలగిపోయి చర్మం శుభ్రపడుతుంది. అలాగే ప్రకాశవంతంగానూ కనిపిస్తుంది. అలాగని రోజూ స్క్రబ్ చేస్తే కలిగే ప్రయోజనాల కంటే హానే ఎక్కువగా ఉంటుందట! ఈ క్రమంలో చర్మం పొడిబారడం, నిర్జీవంగా మారడం, పెళుసుబారడం, ఎరుపెక్కడం.. మొదలైన లక్షణాలు కనిపిస్తే ఎక్స్‌ఫోలియేషన్‌కి సంబంధించిన ఉత్పత్తులను అధికంగా ఉపయోగిస్తున్నారని అర్థం. అందుకే స్క్రబ్‌ని వారానికి రెండు లేదా మూడుసార్లకు మించి ఉపయోగించకూడదంటున్నారు నిపుణులు.

ప్రైమర్..

మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండాలన్నా, మంచి లుక్ రావాలన్నా ప్రైమర్ తప్పనిసరిగా అప్లై చేసుకోవాల్సిందే. అయితే దీనిని రోజూ ఉపయోగించడం అంత మంచిది కాదంటున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే దీనిలో ఉండే సిలికాన్ చర్మగ్రంథులను మూసుకుపోయేలా చేస్తుంది. అలాగే చర్మం పొడిబారేలా చేస్తుంది. కాబట్టి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే దీనిని ఉపయోగించడం మంచిది. అలాగే ప్రైమర్ ఉపయోగించిన ప్రతిసారీ అది పూర్తిగా తొలగిపోయే వరకు శుభ్రం చేసుకోవడం కూడా తప్పనిసరి.

వాటర్‌ప్రూఫ్ మస్కారా..

ఐ మేకప్‌లో భాగంగా వాటర్‌ప్రూఫ్ మస్కారాను ఉపయోగిస్తున్నట్లయితే కాస్త జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే అది కనుబొమ్మల్లో ఉండే సహజసిద్ధమైన తేమని హరించడమే కాకుండా అవి పొడిబారిపోయేలా కూడా చేస్తుందట! కాబట్టి దీనిని కూడా రోజూ ఉపయోగించకూడదు. మరీ అవసరం అనుకుంటే ముందుగా సాధారణ మస్కారా ఒక కోటింగ్ అప్లై చేసుకున్న తర్వాత దాని మీద వాటర్‌ప్రూఫ్ మస్కారా అప్లై చేసుకోవచ్చు. అయితే రాత్రి పడుకొనే ముందు మాత్రం దీనిని తప్పనిసరిగా తొలగించాల్సి ఉంటుంది.

సంతోషం.. రహస్యం తెలుసా..?

సంతోషం ఎక్కడో ఉంటుంది అనుకుంటాం కానీ.. మన జీవితంలోని చాలా చిన్న చిన్న విషయాల్లోనే మనకు అపరిమితమైన సంతోషం లభిస్తుంది. మనకు నచ్చిన వారితో కాసేపు సరదాగా గడపడం.. పాత స్నేహితులను కలవడం.. చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకోవడం.. మనసుకు నచ్చిన ఆహారం తీసుకోవడం..
సంతోషం ఎక్కడో ఉంటుంది అనుకుంటాం కానీ.. మన జీవితంలోని చాలా చిన్న చిన్న విషయాల్లోనే మనకు అపరిమితమైన సంతోషం లభిస్తుంది. మనకు నచ్చిన వారితో కాసేపు సరదాగా గడపడం.. పాత స్నేహితులను కలవడం.. చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకోవడం.. మనసుకు నచ్చిన ఆహారం తీసుకోవడం.. మన శరీరాన్ని, మనసుని సంరక్షించుకోవడానికి మనకంటూ కాస్త సమయాన్ని కేటాయించుకోవడం... ఎప్పటినుంచో చేయాలనుకుంటున్న పనులను పూర్తి చేయడం.. లేదా కాసేపు అలా నడుస్తూ ప్రకృతి సౌందర్యాన్ని ఆరాధించడం.. ఇలా ఏదైనా సరే.. మనసుకు నచ్చిన పని చేస్తున్నప్పుడు వెంటనే - హ్యాపీ హార్మోన్లు విడుదలైపోతాయి.. అందుకే- ఎంత బిజీగా ఉన్నా సరే- మన మనసుకు నచ్చిన పనులు చేసేయాలి.. అపరిమితమైన సంతోషాన్ని సొంతం చేసుకోవాలి..!అయితే ఈక్రమంలో- సంతోషానికి కారణమయ్యే కొన్ని రసాయనాలు, వాటి ప్రత్యేకత, అవి ఏ సమయంలో విడుదలవుతాయి.. మొదలైన విషయాలను తెలుసుకుందాం రండి..

ఏది.. ఎప్పుడు?

డోపమైన్: (రివార్డ్ కెమికల్), ఏదైనా పనిని పూర్తి చేసినప్పుడు,స్వీయ సంరక్షణకు సంబంధించిన పనులు చేసినప్పుడు (శారీరక లేదా మానసిక సంరక్షణకు అవసరమైనవి),నచ్చిన ఆహారం తీసుకున్నప్పుడు, చిన్న చిన్న విజయాలను సెలబ్రేట్ చేసుకున్నప్పుడు,ఆక్సిటోసిన్ (లవ్ హార్మోన్), చిన్నపిల్లలు, పెట్స్‌తో ఆడుకుంటున్నప్పుడు,ఆత్మీయులను, కుటుంబ సభ్యులను ఆలింగనం చేసుకున్నప్పుడు; ఆప్యాయంగా చేతులు పట్టుకున్నప్పుడు,ఇతరులను ప్రశంసించినప్పుడు, సెరటోనిన్ (మూడ్‌ని నియంత్రణలో ఉంచుతుంది),ధ్యానం, రన్నింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటివి చేసినప్పుడు, సూర్యరశ్మిలో ఉన్నా, పచ్చని ప్రకృతిలో నడిచినా, అరటి పండ్లు తిన్నా ఈ రసాయనం విడుదలవుతుంది. ఎండార్ఫిన్: (నొప్పులను తగ్గిస్తుంది),కామెడీ వీడియోలు చూసినప్పుడు, బాగా నవ్వినప్పుడు;ఎసెన్షియల్ నూనెలు వాడినప్పుడు,వ్యాయామం చేసినప్పుడు డార్క్ చాక్లెట్ తిన్నప్పుడుమొత్తంమీద ఇలా - మనం చేసే చిన్న చిన్న పనులతోనే ఎంతో సంతోషంగా ఉండచ్చు. కాబట్టి వీటిలో మీకు నచ్చిన వాటిని చేస్తూ సంతోషంగా ఉండండి..!

అదే మూలం.. నిర్లక్ష్యం వద్దు..!

చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాధాన్యం గురించి మనకు తెలిసిందే. అయినా సరే- ఈ విషయంలో ఒక్కోసారి అశ్రద్ధ చేస్తుంటాం. బయటి నుంచి వచ్చాక, ఆహారం తీసుకునే ముందు.. ఏదో పేరుకి పైపైన చేతులు కడుక్కుంటాం. ఫలితంగా చేతులకు అంటుకున్న క్రిములు, బ్యాక్టీరియా మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలోకి చేరతాయి.
చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాధాన్యం గురించి మనకు తెలిసిందే. అయినా సరే- ఈ విషయంలో ఒక్కోసారి అశ్రద్ధ చేస్తుంటాం. బయటి నుంచి వచ్చాక, ఆహారం తీసుకునే ముందు.. ఏదో పేరుకి పైపైన చేతులు కడుక్కుంటాం. ఫలితంగా చేతులకు అంటుకున్న క్రిములు, బ్యాక్టీరియా మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలోకి చేరతాయి. సమస్త ఆరోగ్య సమస్యలకు ఇక్కడే బీజం పడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో చేతుల శుభ్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికి రాదని సూచిస్తున్నారు.

ఏటా పది లక్షల మంది!

ఓ అధ్యయనం ప్రకారం.. సరిగ్గా చేతులు కడుక్కోకపోవడం వల్ల ఏటా పది లక్షల మంది వివిధ అనారోగ్యాలతో ప్రాణాలు కోల్పోతున్నారట.

చేతులు శుభ్రం చేసుకోకపోతే చేతిపై ఉన్న వ్యాధికారక క్రిములన్నీ మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరంలోకి వెళతాయి. ఇక అపరిశుభ్ర చేతులతో ఇతరులను తాకితే వారి చేతులకు కూడా ఆ క్రిములన్నీ అంటుకుంటాయి.

ఇక మొబైల్, టీవీ రిమోట్, డైనింగ్ టేబుల్, తలుపులు, కిటికీలపై కూడా వ్యాధికారక క్రిములుంటాయి. ఒక టాయిలెడ్ కమోడ్ పైనే లక్షల సంఖ్యలో క్రిములు దాగి ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. కాబట్టి తరచూ చేతులు శుభ్రం చేసుకుంటే మీతో పాటు మీ కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారు.

చేతులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల డయేరియా, హెపటైటిస్, జలుబు.. వంటి వివిధ రకాల అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఎక్కువ.

చేతులు అపరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రమాదకర కంటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి సబ్బు, హ్యాండ్‌వాష్, శానిటైజర్‌తో కనీసం 20 సెకన్ల పాటు చేతులు శుభ్రం చేసుకుంటే ఇలాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ!

చిన్నారులు, ఇంకా స్కూలుకు వెళ్లే పిల్లల ఆరోగ్యంపై వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పిల్లల చేతులు శుభ్రంగా లేకపోతే వారికి జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. డయేరియా లాంటి అతిసార వ్యాధుల కారణంగా ఏటా సుమారు 1.5 మిలియన్ల మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో ఐదేళ్ల లోపు చిన్నారులు ఎక్కువగా ఈ వ్యాధులకు బలవుతున్నారు. పిల్లల చేతులు పరిశుభ్రంగా ఉంచడం వల్ల 10 మంది చిన్నారుల్లో కనీసం నలుగురు చిన్నారులను ఈ వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.

సలాడ్ డిటాక్స్!

శరీరంలో పెరిగిన కొవ్వు, పిండి పదార్థాలు లేదా చక్కెరను తగ్గించకపోతే పలు అనారోగ్యసమస్యలు దరిచేరతాయి. అలాగే శరీరంలో పేరుకున్న మలినాలను బయటకు పంపితేనే ఆరోగ్యంగా ఉంటాం.
శరీరంలో పెరిగిన కొవ్వు, పిండి పదార్థాలు లేదా చక్కెరను తగ్గించకపోతే పలు అనారోగ్యసమస్యలు దరిచేరతాయి. అలాగే శరీరంలో పేరుకున్న మలినాలను బయటకు పంపితేనే ఆరోగ్యంగా ఉంటాం. ఇందుకోసం 'సలాడ్ డిటాక్స్' మంత్రం పాటిద్దామా !సలాడ్స్ అంటేనే... పోషకాల పవర్‌హౌస్‌లు. తక్కువ క్యాలరీలున్న వీటితో ఎక్కువ శక్తినీ పొందొచ్చు. రుచిగానూ చేసుకోవచ్చు. శరీరంలోని మలినాలను తేలికగా బయటకు పంపే బచ్చలి, పాలకూర తదితర ఆకుకూరలు, క్యారెట్, క్యాబేజీ, బ్రాకలీ వంటివి సలాడ్స్‌కు మంచిది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగానూ ఉంటాయి. వీటిలోని పీచు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. సలాడ్స్‌లో గుమ్మడి, పొద్దు తిరుగుడు గింజలతోపాటు మొలకెత్తిన విత్తనాలను కలిపితే విటమిన్లు, ఖనిజలవణాలను పొందొచ్చు. ఇవి కాలేయ సామర్థ్యాన్ని పెంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయులను స్థిరీకరించడానికి సాయపడతాయి. ఆవిరిపై ఉడికించిన చికెన్, గుడ్లు, శనగలు వంటి లీన్ ప్రొటీన్లను సలాడ్‌కు ఉపయోగిస్తే మరిన్ని పోషకాలను పొందొచ్చు. అవకాడో, దానిమ్మ గింజలు, నారింజ ముక్కలు, వాల్‌నట్స్‌తోపాటు రెండుమూడు చుక్కల ఆలివ్‌నూనె కలిపితే చాలు. ఆరోగ్యకరమైన కొవ్వులు అంది హృద్రోగసమస్య ఉండదు. ఆకు కూరలు, టొమాటోలు, కీర కలిపిన సలాడ్‌లోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. ఒమేగా-3 కోసం గింజధాన్యాలను సలాడ్‌లో చేర్చుకుంటే మంచిది. కొత్తిమీర, తులసి...వంటివి మంచి ఫ్లేవర్‌నిస్తాయి. ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. డ్రైఫ్రూట్స్ ముక్కలతో యాంటీఆక్సిడెంట్లు అందుతాయి. కీరదోస, క్యారెట్, బెల్‌పెపర్‌లోని పీచు మెరుగైన జీర్ణశక్తినిస్తుంది.

అందంలో...

తగినంత నీరు అంది చర్మం పొడిబారదు. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. చర్మకణాల పునరుత్పత్తికి ఆకుకూరల్లోని విటమిన్-ఎ తోడ్పడితే, నిమ్మరసంలోని సి-విటమిన్ కొల్లజెన్ ఉత్పత్తికి సాయపడుతుంది. ముందస్తు వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. జట్టు ఆరోగ్యానికి కావాల్సిన ఇనుము, బయోటిన్‌సహా అవసరమైన విటమిన్లు, ఖనిజాలను సలాడ్స్ నుంచి పొందొచ్చు. వారంలో కనీసం ఒక రోజు పూర్తిగా సలాడ్స్ తీసుకుంటే డిటాక్స్‌తో అధికబరువు సమస్యను దూరం చేసుకోవచ్చు. అందంగానూ మెరిసిపోవచ్చు.

పిల్లలకు పోషకాలు అందకపోతే..!

కొన్ని లక్షణాల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా సమస్యను ముందే పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు.
కొన్ని లక్షణాల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. తద్వారా సమస్యను ముందే పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు. కుంగుబాటు ఈ రోజుల్లో చాలామందిని ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యలు వేధిస్తున్నాయి. వీరిలో పిల్లలూ ఉంటున్నారు. అయితే ఈ సమస్యలకు పోషకాహార లోపం కూడా కారణమంటున్నారు. ప్రొటీన్లు మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుంటాయి. మనం తీసుకునే ఆహారంలో ఇవి లోపించినప్పుడు ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి పిల్లలకిచ్చే ఆహారంలో ప్రొటీన్లు తగినంతగా ఉండేలా జాగ్రత్తపడాలి.

హుషారుగా ఉన్నారా..?

కొంతమంది పిల్లలు చాలా హుషారుగా ఉంటారు. ఎంతసేపైనా అలుపు లేకుండా ఆడుకుంటారు. కానీ ఆహారం దగ్గరకు వచ్చేసరికి తక్కువగా తింటుంటారు. అయితే యాక్టివ్‌గా ఉన్నారని తల్లిదండ్రులు కూడా పెద్దగా పట్టించుకోరు. కానీ, ఇలాంటి వారిలో అరుగుదల సమస్యలు ఉండే అవకాశం ఉంది. దీనికి కారణం వారి శరీరం పోషకాలను గ్రహించలేకపోవడమే. ఫాస్ట్‌ఫుడ్, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు ఉపయోగించడం వల్ల కూడా ఈ సమస్యలు రావచ్చు. కాబట్టి, వాటిని సాధ్యమైనంత మేరకు తగ్గించి పెరుగు, మజ్జిగ, బొప్పాయి వంటి ఆహార పదార్థాలను అందించాలంటున్నారు నిపుణులు.

తరచుగా ఫ్లూ వస్తుంటే...

కొంతమంది పిల్లలు రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల తరచూ ఫ్లూ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తుండాలి. అంతేకాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను సమపాళ్లలో తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు బయటి ఆహారానికి దూరంగా ఉండాలని, తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

ఊబకాయం...

ఈ రోజుల్లో పిల్లలు కూడా ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి పోషకాహార లోపం కూడా కారణమంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారంలో సరిపడ పోషకాలు లభించకపోతే ఎప్పుడూ ఆకలిగానే ఉంటుంది. తద్వారా ఎక్కువ మొత్తంలో ఆహారం తీసుకుంటారు. ఫలితంగా ఊబకాయం వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కాబట్టి, పిల్లలకు అందించే ఆహారంలో సరిపడ పోషకాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

నీరసపడుతున్నారా?

పోషకాల్లో క్యాల్షియం, విటమిన్ డి.. ఎంతో ముఖ్యమైనవి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంటాయి. ఇవి సరిపడ మోతాదులో శరీరానికి అందకపోతే కండరాల నొప్పి, ఎముకలు బలహీనంగా మారడం.. వంటివి జరుగుతుంటాయి. అలాగే చిన్న పనికే నీరసపడిపోతుంటారు. విటమిన్ డి ఆహార పదార్థాల్లో కంటే సూర్యరశ్మి ద్వారానే శరీరానికి ఎక్కువగా లభిస్తుందన్న విషయం చాలామందికి తెలిసే ఉంటుంది. ఎదిగే పిల్లలకు ఇది ఎంతో అవసరం కూడా. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్త వహించాలంటున్నారు నిపుణులు.

48,000 రూపాయల విలువ గల 3 మొబైల్ ఫోన్ల రికవరీ చేసి, యజమానులకు అప్పగించిన తాడ్వాయి పోలీసులు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా మేడారం జాతరలో తాడ్వాయి మండల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న ఈ ఫోన్లు రికవరీ చేసి యజమానులకు అప్పగించిన పోలీసులు కాటాపురం గ్రామానికి చెందిన శ్రీపతి సురేందర్ వివో వై 28 ఫోన్ దాని విలువ 20000 పాయం సాంబయ్య గ్రామం కామారం ఫోన్ రియల్ మీ ఫోన్ దాని విలువ 12000 ఎండి అజీమ్ పాషా గ్రామం గోవిందరావుపేట గారి ఫోన్ వివో వై 02 %% దాని విలువ 16000 పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులు మేడారం జాతర మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని వారు వారి మొబైల్ ఫోన్ లను పోగొట్టుకోగ ములుగు జిల్లా ఎస్పీ సర్ శ్రీ. శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కానిస్టేబుల్ సాంబయ్య లు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను ఆచూకీ తెలుసుకొని తెప్పించి అందాజా 48,000/- విలువ గల మొబైల్ ఫోన్ లను ఫిర్యాదుదారులకు అప్పగించడం జరిగినది. ఎవరైనా గాని గుర్తుతెలియని వ్యక్తుల వద్ద మొబైల్ ఫోన్లు కొని మోసపోవద్దు ఒకవేళ వారి వద్ద ఫోన్లు కొన్నట్టు అయితే ముందస్తు జాగ్రత్తగా వారి ఐడెంటి ప్రూఫ్స్ తీసుకోగలరు. ఒకవేళ మీ మొబైల్ ఫోన్స్ గనక మీ వద్ద నుండి మిస్ అయితే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు.

గుండెపంగు రమేష్‌కు డాక్టర్ బి ఆర్
అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం

కోదాడ ఏప్రిల్ 15 (సాక్ష్యం) కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ కు మరో జాతీయ అవార్డు లభించింది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ గుర్తింపు పొందిన స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవకునిగా గుండెపంగు రమేష్ చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారానికి ఎంపిక చేసి అవార్డును అందించారు . రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి తాను స్వచ్ఛందంగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి పురస్కారం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ పేరిట అవార్డు తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు నాలో మరింత సామజిక బాధ్యతను పెంచిందని తెలిపారు..

కంటోన్మెంట్ సమస్యలపై రవాణా మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే

సికింద్రాబాద్ ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర రవాణా, జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో సగం పూర్తయి, నిర్మాణం ఆగిపోయిన కమ్యూనిటి హాల్స్ పూర్తి చేయాలని, కొత్త హాల్స్ నిర్మించాలని, మహిళా భవనాలు ఏర్పాటు, ప్రజల ఆరోగ్యం కోసం పచ్చదనంతో కూడిన ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయాలని,నియోజకవర్గంలోని పార్కుల అభివృద్ధి తో పాటు వాటిలో వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు , పిల్లలకు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలోని గ్రేవ్ యార్డ్స్ ను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిందిగా అభ్యర్థిస్తూ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూనియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని కంటోన్మెంట్ కు సాధ్యమైనన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని, కంటోన్మెంట్ ను సమస్యలు లేని నియోజకవర్గంగా రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యం అన్నారు.

శివంపేట గ్రామంలో మినీ ట్యాంకులను వాడకంలోకి తీసుకురావాలి
గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివ్వంపేట మండలంలోని శివంపేట గ్రామంలో వివిధ విధుల్లో నిర్మించిన మినీ ట్యాంకులు ఉన్న వాడకంలో లేకపోవడం తో స్థానికులు మంచినీరు సరఫరా నిలిచిపోయినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రానున్న వేసవి కాలంలో నీటి కొరత తీవ్రమవుతుందనీ "ఈ మినీ ట్యాంకులు మరమ్మతులు చేసి వాడకంలోకి తీసుకురావాలని అధికారులను కోరుతున్నాం," అని స్థానిక గ్రామస్తులు తెలిపారు. "రెండు, మూడు రోజుల పాటు మంచినీరు సరఫరా నిలిచిపోయినప్పుడు ఈ ట్యాంకులు ఎంతో ఉపయోగపడతాయి. వేసవి కాలంలో నీటి కొరతను అధిగమించడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయి." ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను గ్రామ ప్రజలు కోరారు . మినీ ట్యాంకులను వాడకంలోకి తీసుకురావడం ద్వారా స్థానికులకు తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది అని గ్రామస్తులు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 15) చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గాంధారిపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన జేజి జైలు(64) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 31న ఇంటి సమీపంలో ఉన్న కిరాణా షాపుకి వెళ్లి తిరిగి వస్తుండగా కళ్ళు తిరిగి రోడ్డుపై కింద పడ్డాడు. దీంతో తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం అదే రోజు కుటుంబీకులు మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి మరుసటి రోజు హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఈనెల 4న నిమ్స్ ఆస్పపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు రత్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం

చిట్యాల ఏప్రిల్ 15(సాక్ష్యం)బీ చిట్యాల మండలము ఎలికట్టే గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సిమంతాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్లు యు మంగమ్మ,ఏం సరిత లు మాట్లాడుతూ పోషక విలువలు ఉన్నటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. మొదటి 1000 రోజులు పిల్లలు ఎదుగుదలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో ఏ కాలంలో దొరికే ఆహార పదార్థాలు ఆ కాలంలో తీసుకోవాలని ఎక్కువ ప్రోటీన్స్ మినరల్ విటమిన్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని స్థానికంగా దొరికే కూరగాయలు ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం రిబ్కా, ఆశా వర్కర్లు విజయ,కవిత గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలో ఆరోగ్యలక్ష్మి భోజనం చేయాలి

చిట్యాల ఏప్రిల్ 15(సాక్ష్యం) చిట్యాల మండలం నేరడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మేకల వెంకటేశ్వరరావు, ఎం ఎల్ హెచ్ పి భవాని పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలకు వెయ్యి రోజులో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఇచ్చే ఆహార పదార్థాలు తీసుకోవాలని అలాగే ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వీటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ప్రతి గర్భిణీ 10 నుంచి 12 కేజీల బరువు పెరగాలని తెలిపారు గర్భిణీ స్త్రీలు అంగన్వాడి ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనము చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ,కారోబార్ ముషం శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్లు పి అలివేలు మంగ,వి సుజాత,కే జ్యోతి,కే నాగరాణి,ఆశా వర్కర్లు వి సైదమ్మ,వి నాగమణి,బి వసంత, గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.ఖ

జ్యోతినగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మల్కాజ్గిరి ఏప్రిల్ 15 (సాక్ష్యం న్యూస్) మల్కాజ్గిరి నియోజకవర్గంలోని గౌతమ్ నగర్ 141 డివిజన్లో జ్యోతి నగర్ కాలనీలో శాంత అపార్ట్మెంట్ లైన్ లో 24 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను, మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఫరీద్ సీసీ రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ కనుమల్ల నాగరాజు, స్వీట్ అన్న, మోహన్ రాజ్, శ్రీరామ్, యాదవ్, నవీన్, మే కల రాము, జన్నయ్య, ప్రభాకర్, ఇస్తారు, సాయి, మనోజ్, శంకర్, విక్కీ, పివి సత్యనారాయణ, సిరిగిరి, రాజు, ఇస్తారి, విజయ, లక్ష్మమ్మ, కాలనీవాసులు బిఎస్ఎన్ రాజు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి, భార్యకు గాయాలు
- బంధువులను పరామర్శించడానికి వెళ్తూ తిరిగిరాని లోకాలకు

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శివ్వంపేట మండలంలోని దొంతి శివారులో మంగళవారం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం, నల్లవల్లి గ్రామానికి చెందిన సీతాల వెంకటేష్ (40) భార్య సుమలతతో కలిసి తన సొంత గ్రామం నుంచి తూప్రాన్ హాస్పిటల్ లో ఉన్న బంధువులను పరామర్శించడానికి బైక్ పై వెళ్తున్నారు. ఈ క్రమంలోనే తూప్రాన్ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు దొంతి శివారులో బైకును ఢీకొనడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య సుమలతకు స్వల్ప గాయాలయ్యాయ స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బగలాముఖ శక్తిపీఠంలో అమ్మవారికి మహాపూజలు
భక్తులకు పులిహోర ప్రసాదం అందజేసిన కే, సుదర్శన్ గౌడ్

సాక్ష్యం న్యూస్,శివంపేట. దేశంలోనే ఎక్కడ లేని విదంగా ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై, ప్రతి నిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగించే బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి భక్తులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పులిహోర ప్రసాదం అందజేయడం జరిగినది.

అనాధ వృద్ధాశ్రమంలో జన్మదిన
వేడుకలు జరుపుకోవటం అభినందనీయం
పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్‌యస్ రావు

కోదాడ ఏప్రిల్ 15 (సాక్ష్యం) పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జన్మ దినం జరుపుకుంటున్న ఫౌండేషన్ సభ్యులు హైద్రాబాద్ వాసి మిట్టపల్లి వెంకటేశ్వర్లు సహకారం తో మునగాల మండలం ముకుందా పురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అల్పాహారం,అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు మాట్లాడుతూ జన్మ దినాలు ఇలా జరుపుకోవడం అభినందనీయం దాతకు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మిట్టపల్లి నరసింహారావు కాంతామణి దంపతులు,ఆశ్రమ సిబ్బంది జ్యోతి,పలువురు పాల్గొన్నారు.

వరవర రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు
విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

కోదాడ ఏప్రిల్ 15 (సాక్ష్యం) మండల పరిధిలోని గణపవరం గ్రామంలో వరవర రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులకు చైర్మన్ ఇర్లా లక్ష్మారెడ్డి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకరించి ధర్మకర్తలు ,గ్రామ పెద్దలు, విజయంవంతం చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 15) ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట గ్రామ శివారులోని సాలం చెరువులో మంగళ వారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు... మండల పరిధి నర్సింగరావుపల్లి తండాకు చెందిన లూనావత్ గోపాల్ (39) బిక్షాటన చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 12న ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు. పాపన్నపేట గ్రామ శివారులోని స్నానం చేసేందుకు సాలం చెరువు వద్దకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. మంగళవారం సాలం చెరువు వైపు వెళ్లిన స్థానికులకు చెరువులు మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. గోపాల్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వంగూరి ఎల్లమ్మ పార్థవదేహానికి
పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్
మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మినేని రవీందర్

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 15 దంతాలపల్లి ప్రతినిధి దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన వంగూరి ఎల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్య%శీ%తో బాధపడుతూ మంగళవారము మృతి చెందినారు. ఎల్లమ్మ పార్థవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా నాయకులు దాట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, ఈ కార్యక్రమానికి వారితోపాటు బోర యాకన్నా, చిట్యాల మల్లయ్య,మిడతపల్లి పర్శయ్య,నర్కుటి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ రేంజ్ ఆర్టీవో అధికారి ఎం, పురుషోత్తం రెడ్డి ని మంగళవారం టి, వై, జె, ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, "సాక్ష్యం" దినపత్రిక ఎడిటర్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జితేందర్ రావు గారు ఆర్టీవో ఎం, పురుషోత్తం రెడ్డి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

లో-స్కోరింగ్ మ్యాచ్‌లో పంజాబ్ గెలుపు

16 పరుగుల తేడాతో కోల్‌కతాపై విజయం

ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ మరో విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం ముల్లాన్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఉత్కంఠగా సాగిన లో-స్కోరింగ్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. పరుగుల సునామీ పారే ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అతి తక్కువ స్కోర్ రాగా.. బ్యాటర్లంతా విఫలమైన వేళ బౌలర్లు బంతులతో చెలరేగిపోయారు. బ్యాటర్లపై కోపం ఉన్నట్టు నిప్పులు చెరిగారు. పరుగులు తక్కువే కానీ అత్యంత ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను 16 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది.

అంతుముందు సొంతగడ్డపై కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో దారుణంగా విఫలమైంది. కేకేఆర్ బౌలర్లు హర్షిత్ రాణా(3/25), సునీల్ నరైన్(2/14), వరుణ్ చక్రవర్తీ(2/21) నిప్పులు చెరగడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 15.3 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది.ప్రియాంశ్ ఆర్య(12 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(15 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా మూడు వికెట్లు తీయగా.. సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తీ రెండేసి వికెట్లు పడగొట్టారు. వైభవ్ అరోరా, అన్రిచ్ నోర్జ్ తలో వికెట్ పడగొట్టారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు దూకుడుగానే ప్రారంభించారు. ప్రియాన్స్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ భారీ షాట్లతో చెలరేగారు. అయితే ప్రియాన్స్ ఆర్యను హర్షిత్ రాణా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 39 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్(0)ను కూడా హర్షిత్ రాణా క్యాచ్ ఔట్ చేశాడు. ఆ మరుసటి ఓవర్‌లో జోష్ ఇంగ్లిస్(2)ను వరుణ్ చక్రవర్తీ బౌల్డ్ చేయగా.. హర్షిత్ రాణా తన మరుసటి ఓవర్‌లో దూకుడుగా ఆడుతున్న ప్రభ్‌సిమ్రాన్ సింగ్(30)ను క్యాచ్ ఔట్ చేశాడు. హర్షిత్ రాణా తీసిన మూడు వికెట్ల క్యాచ్‌లను రమణ్‌దీప్ సింగ్ అందుకోవడం విశేషం. దాంతో పవర్ ప్లేలోనే పంజాబ్ 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అనంతరం నెహాల్ వధేరా(10)ను అన్రిచ్ నోర్జ్ ఔట్ చేయగా.. పంజాబ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్(7)ను వరుణ్ చక్రవర్తీ క్లీన్ బౌల్డ్ చేయగా.. సుయాన్ష్ షెద్గే(4), మార్కో జాన్సెన్(1)లను సునీల్ నరైన్ ఒకే ఓవర్‌లో పెవిలియన్ చేర్చాడు. ఆచితూచి ఆడిన శశాంక్ సింగ్(18) పంజాబ్ కింగ్స్ జట్టు స్కోర్‌ను 100 పరుగులు ధాటించాడు. అయితే అతన్ని వైభవ్ అరోరా వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. అదే ఓవర్‌లో గ్లేవియర్ బార్ట్‌లెట్(11) రనౌటవ్వడంతో పంజాబ్ ఇన్నింగ్స్ ముగిసింది.

చెన్నై, సన్ రైజర్స్ జట్లలో మార్పులు

చెన్నై సూపర్ కింగ్స్ రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో ముంబైకి చెందిన ఆయుష్ మాత్రేను జట్టులోకి తీసుకుంది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ సందర్భంగా కుడి మోచేయికి గాయం అయింది. ఆ తర్వాత రెండు మ్యాచ్ లు ఆడిన రుతురాజ్.. చిన్నపాటి ఫ్రాక్చర్ మోచేయిలో ఉందని తేలడంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ నుంచి ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్ లో ఘోర పరాజయం పాలైన చెన్నై.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుత విజయం సాధించింది. దీంతో వరుసగా ఐదు మ్యాచ్ ల్లో ఎదురైన పరాజయాల పరంపరకు అడ్డుకట్ట వేసింది. మాత్రేను రూ.30 లక్షలకు సీఎస్కే కొనుగోలు చేసింది. దేశవాళీల్లో 9 ఫస్ట్ క్లాస్ గేమ్ లు , 7 లిస్ట్ ఏ గేమ్ లను ముంబై ఆడాడు. ఓవరాల్ గా 962 పరుగులు సాధించాడు. రోహిత్ శర్మకు బిగ్ ఫ్యాన్ అయిన మాత్రే.. ఇక నుంచి ధోనీ కెప్టెన్సీ లో ఆడనున్నాడు. చెన్నై తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ఈనెల 20న ముంబైలో ఆడుతుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా తన జట్టులో ఒక మార్పు చేసింది. గాయం కారణంగా ఆడమ్ జంపా ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో కేవలం రెండు మ్యాచ్ లు ఆడి, అంతంతమాత్రంగానే రాణించాడు. జీషాన్ అన్సారీ స్పిన్నర్ గా రాణించడంతో జంపా దాదాపుగా పెవిలియన్ కే పరిమితమయ్యాడు. అతని స్థానంలో స్మరణ్ రవిచంద్రన్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకుంది. తనను రూ.30 లక్షలతో ఒప్పందం చేసుకుంది. ఈ సీజన్ మొత్తానికి తను సన్ తో ఆడనున్నాడు. కర్ణాటకకు చెందిన స్మరణ్ రవిచంద్రన్.. దేశవాళీల్లో 7 ఫస్ట్ క్లాస్ గేమ్ లు, 10 లిస్ట్ ఏ మ్యాచ్ లు ఆడి 1100కు పైగా పరుగులు సాధించాడు. ఓవరాల్ గా స్పిన్నర్ స్థానంలో బ్యాటర్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకున్నట్లయింది. ఇప్పటికే ఫియర్లెస్ బ్యాటింగ్ పవర్ తో నిండిన ఆరెంజ్ ఆర్మీలో స్మరణ్ కు అవకాశం దక్కడం కాస్త కష్టమేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఈ సీజన్ లో ఎస్ఆర్ హెచ్ ఆరు మ్యాచ్ లు ఆడి రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఇక నాలుగు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది. తన తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ముంబైలో గురువారం ఆడనుంది.

భారత్- బంగ్లాదేశ్ మధ్య వన్డే సిరీస్

షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ

టీమ్‌ఇండియా ప్లేయర్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నారు. మరో నెల రోజుల పాటు ఫ్రాంచైజీ లీగ్‌లోనే మన ఆటగాళ్లు ఉర్రూతలూగించనున్నారు. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత భారత్ ఆయా దేశాలతో మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఈ టూర్‌లో వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాజాగా ఈ పర్యటన షెడ్యూల్ ప్రకటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య బంగ్లాదేశ్‌తో టీమ్‌ఇండియా వన్డే, టీ20 సిరీస్‌ల్లో ఆడనుంది.

కాగా, ఇరు దేశాల మధ్య సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమై 31న ముగియనుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ పోటీపడనుంది. అయితే ఇంగ్లాండ్ పర్యటన తర్వాత ఈ సిరీస్‌లకు జట్లను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ జట్టు ఇంగ్లాండ్ పయనమవ్వనుంది. జూన్‌లో ప్రారంభం కానున్న ఈ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత టీమ్‌ఇండియా బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఇదే ఏడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో టీమ్‌ఇండియా వరుసగా వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లతో మూడు ఫార్మట్ల సిరీస్‌లో తలపడనుంది.

భారత్- బంగ్లాదేశ్ వన్డే షెడ్యూల్

తొలి వన్డే – ఆగస్టు 17 (మీర్పూర్)
రెండో వన్డే – ఆగస్టు 20 (మీర్పూర్)
మూడో వన్డే – ఆగస్టు 23 (చిట్టగాంగ్)
భారత్– బంగ్లాదేశ్ టీ20 షెడ్యూల్

తొలి టీ20 మ్యాచ్ - ఆగస్టు 26 (చిట్టగాంగ్)

రెండో టీ20 మ్యాచ్ – 29 ఆగస్టు (మీర్పూర్)
మూడో టీ20 మ్యాచ్ – ఆగస్టు 31 (మీర్పూర్)

భారత్- ఇంగ్లాండ్ టెస్టు షెడ్యూల్

తొలి టెస్టు– జూన్ 20 నుంచి 24 వరకు
రెండో టెస్టు– జులై 02 నుంచి –06 వరకు
మూడో టెస్టు– జులై 10 నుంచి– 14 వరకు
నాలుగో టెస్టు– జులై 23 నుంచి– 27 వరకు
ఐదో టెస్టు– జులై 31 నుంచి– ఆగస్టు 04 వరకు

మొదటి మ్యాచ్‌లో ఆకట్టుకున్న షేక్ రషీద్

చెన్నై సూపర్ కింగ్స్ 20 ఏళ్ల షేక్ రషీద్ కు అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చింది. ఇప్పటి వరకు వరుస ఓటములతో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతున్న చెన్నైకు తురుపుముక్కలా దొరికాడు రషీద్. నిలకడైన, విధ్వంసకర ఓపెనింగ్ లేక చెన్నై ఇబ్బందిపడుతూ వచ్చింది. రషీద్ రావడం, కెప్టెన్సీ మార్పుతో జట్టులో కూడా చాలా ఛేంజ్ వచ్చింది. ఇన్నాళ్లు ఫ్యాన్స్ ఏది మిస్ అయ్యారో అది ఇప్పుడు జట్టులో కనిపిస్తోంది. తొలి మ్యాచ్‌లో షేక్ రషీద్ దుమ్మురేపాడు. చెన్నై విజయానికి కావాల్సిన రాబట్టడంలో లక్ష్యం దిశగా వెళ్లడానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్రతో కలిసి చాలా కాలం తర్వాత చెన్నై జట్టు తరఫున మంచి భాగస్వామ్యం నెలకొల్పాడు. డిఫెన్సివ్ మోడ్‌లో ఆడుతున్న జట్టులో ఎదురు దాడితో ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాడు. ఇప్పటి వరకు రకరక ప్రయోగాలు చేసిన చెన్నై జట్టు ఇప్పుడు అసలైన ఆటగాడికి అవకాశం ఇచ్చిందని ఫ్యాన్స్ అంటున్నారు. మొదటి మ్యాచ్‌లో ఓపెనింగ్ దిగిన షేక్ రషీద్... 19 బంతులు ఆడి 27 పరుగులు చేశారు. అతని స్ట్రైక్ రేట్ 142. ఇందులో ఆరు ఫోర్లు కొట్టాడు. చూడచక్కని ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఆవేష్ ఖాన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి నికోలస్ పూరన్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఫీల్డింగ్‌లో ఉన్నప్పుడు ఓ క్యాచ్ కూడా పట్టాడు. మంచి ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. షేక్ రషీద్ జీవిత కథ చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ యువ క్రికెటర్ పేదరికం, ఆర్థిక సమస్యలను ఎదుర్కొని %ఖూా% లోకి అడుగుపెట్టాడు. 24 సెప్టెంబర్ 2004న ఆంధ్రప్రదేశ్‌లోని గంటూరులో జన్మించాడు. తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌ను హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రారంభించాడు. మొదటి సారిగా 2022 అండర్–19 ప్రపంచకప్‌నకు ఎంపికయ్యాడు. దీంతో తొలిసారి క్రీడా ప్రపంచానికి షేక్ రషీద్ పరిచయమయ్యాడు. రావడంతోనే జట్టు వైస్–కెప్టెన్‌గా ఎంపికవ్వడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. %జూఎ×ణ% కారణంగా రషీద్ టోర్నమెంట్‌లోని అన్ని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఆడినకొన్ని మ్యాచ్‌లలో మాత్రం బౌలర్ల భరతంపట్టి వారికి చుక్కలు చూపించాడు. రషీద్ ప్రపంచ కప్‌లో నాలుగు మ్యాచ్‌ల్లో సగటున 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. అందులో 2 హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కూడా ఉన్నాయి. షేక్ రషీద్ విజయంలో తండ్రి షేక్ బాలీషా ప్రధాన పాత్ర పోషించాడు. శిక్షణా కేంద్రం చాలా దూరంలో ఉన్నప్పటికీ రోజూ తీసుకెళ్లి తీసుకురావడం ఇష్టంగా చేశారు. చిన్న వయసులోనే క్రికెట్‌లో రాణిస్తున్న రషీద్‌ను చూసి తండ్రి తన కష్టాన్ని మర్చిపోయారు. రషీద్ క్రికెట్ కెరీర్‌లో రాణిస్తున్నటైంలో తండ్రి రెండుసార్లు తన ఉద్యోగాన్ని కోల్పోవలసి వచ్చింది. షేక్ రషీద్ 2023 %ఖూా% వేలంలో మొదటిసారి కనిపించాడు. %జూఖ% అతన్ని రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. కాని మ్యాచ్‌లు మాత్రం ఆడలేదు. 2025 మెగా వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని మరోసారి కొనుగోలు చేసింది. ఇప్పటివరకు రషీద్ 19 మ్యాచ్‌ల ఫస్ట్–క్లాస్ కెరీర్‌లో 1,204 పరుగులు సాధించగా, తన %ఒ%20 కెరీర్‌లో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీతో సహా 352 పరుగులు చేశాడు.

అక్షర్ పటేల్ పై రూ.12 లక్షల జరిమానా

ముంబై ఇండియన్స్ చేతిలో ఆదివారం జరిగిన మ్యాచ్ లో ఓడిపోయి నిరాశలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ అక్షర్ పటేల్ పై రూ.12 లక్షల జరిమానాను బీసీసీఐ విధించింది. మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ మెయింటేన్ చేసినందుకుగాను, అతడిపై కొరడా ఝుళిపించింది. ఈ సీజన్ లో ఢిల్లికిది తొలి తప్పే కాబట్టి, జరిమానాను విధిస్తున్నట్లు పేర్కొంది. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని ఆర్టికల్ 2.22ను అతిక్రమించినందుకుగాను ఢిల్లీ కెప్టెన్ కు ఈ శిక్ష పడింది. ఇక నాలుగు వరుస విజయాలతో జోరుమీదున్న ఢిల్లీకి ఒరిజినల్ సొంతగడ్డ అయిన ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో బ్రేక్ పడింది. ఈమ్యాచ్ లో 12 పరుగుల తేడాతో ముంబై చేతిలో ఓడిపోయింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ స్టన్నింగ్ ఫిఫ్టీ (59) తో సత్తా చాటాడు. విప్రజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో ఢిల్లీ 19 ఓవర్లలో 193 పరుగులకు అలౌట్ అయింది. కరుణ్ నాయర్ మెరుపు ఫిఫ్టీ (89) తో ఇంపాక్ట్ చూపించినా, జట్టును గెలిపించ లేక పోయాడు.. బౌలర్లలో కర్ణ్ శర్మకు 3 వికెట్లు దక్కాయి. మ్యాచ్ లో ఢిల్లీ ఛేదనలో 11 వ ఓవర్ తర్వాత బంతిని మార్చడంతో ముంబై లక్ మారింది. అప్పటివరకు ఓపికగా ఆడుతున్న కరుణ్ తోపాటు, అక్షర్, ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్ త్వరగా ఔటయ్యారు. దీంతో ఈ సీజన్ లో తొలి ఓటమిని ఢిల్లీ మూటగట్టుకుంది. నిజానికి ప్రత్యామ్నాయ సొంతగడ్డ అయిన విశాఖ పట్నంలో ఆడిన రెండు మ్యాచ్ లు గెలిచిన ఢిల్లీ.. అరుణ్ జైట్లీ స్టేడియంలో మాత్రం ఓడిపోయింది. ఇక ఈ మ్యాచ్ లో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగిన కర్ణ్ శర్మ మూడు వికెట్లతో తన ప్రభావాన్ని చూపించాడు. మూడేళ్ల కిందట ఒక్కచాన్స్ అని అడిగి, తన టైం కోసం ఎదురు చూసిన కరుణ్.. ఈ మ్యాచ్ లో అవకాశం దక్కగానే రెండు చేతులతో ఒడిసి పట్టుకున్నాడు. ఫాఫ్ డుప్లెసిస్ స్థానంలో తుదిజట్టులో స్థానం దక్కించుకున్న కరుణ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 40 బంతుల్లోనే 89 పరుగులు చేశాడు. 12 ఫోర్లు, 5 సిక్స్‌లతో బౌండరీల వర్షం కురిపించాడు. ఈ ఇన్నింగ్స్ తో ఢిల్లీ జట్టులో తను రెగ్యులర్ సభ్యుడు అయిపోతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ బాదిన ఏకైక భారతీయుడు కరుణ్ కావడం విశేషం. అయితే ఆ తర్వాత తనకు అవకాశాలు రాకపోవడంతో, దేశవాళీల్లో టన్నుల కొద్ది పరుగులు సాధించి, తాజాగా ఐపీఎల్ గడప మరోసారి తొక్కాడు. ఈ సీజన్ లో తనను రూ.50 లక్షలకే ఢిల్లీ సొంతం చేసుకోగా, తనకు దక్కిన దానికన్నా ఎన్నో రెట్ల విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ముంబైతో మ్యాచ్ ఓడినా, కరుణ్ రూపంలో నిఖార్సైన బ్యాటర్ టాపార్డర్ లో దొరికాడనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఐపీఎల్లో సోమవారం లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్

11ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన ధోనీ

2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై నెగ్గింది. లఖ్‌నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్‌ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్‌లో 7వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్‌తో వింజేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్ నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై మ్యాచ్‌లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు.కాగా, ఐపీఎల్ లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నాడు. చివరిసారిగా ధోనీ 2019లో దిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

ఓదెల 2'.. అరుంధతి, అమ్మోరు లాంటి సినిమాలు చూసిన ఫీలింగ్ ఇచ్చింది

ఈ సినిమాకి మ్యాజిక్ జరగబోతుంది

సమ్మర్ కి బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుంది

ప్రీరిలీజ్ ఈవెంట్ లో చార్మింగ్ స్టార్ శర్వా

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. చార్మింగ్ స్టార్ శర్వా చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్లో హీరో శర్వా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. కొన్ని కొన్ని సినిమాలు ప్లాన్ చేయాల్సిన అవసరం లేదు. ఆ మంచి వాటంత అదే జరిగిపోతుంది. ఓదెల 2 టీజర్ చూడగానే అరుంధతి, అమ్మోరు సినిమాలు చూసిన ఫీలింగ్ వచ్చింది. ఏదో మ్యాజిక్ జరగ బోతుందనే ఫీలింగ్ నాకుంది. సంపత్ నంది గారితో ఏడాదిగా ట్రావెల్ చేస్తున్నాను ఆయన ఒక అడిక్షన్. తమన్నా గారు ఆయనతో నాలుగు సినిమాలు చేశారంటే మామూలు విషయం కాదు. తమన్నా గారిని హీరోయిన్ అని పిలవడం నాకు ఇష్టం లేదు తను వండర్ఫుల్ ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా హీరోయిన్ గా ఉండడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమాకి ఎలా అయితే ఆడియన్స్ వెయిట్ చేస్తారో ఈ సినిమా కోసం ఆడియన్స్ అంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ఓపెనింగ్స్ అదిరిపోతాయని ఎందుకో నాకు స్ట్రాంగ్ ఫీలింగ్. కొన్ని సినిమాలు కి ఆడియన్స్ డెఫినెట్ గా చూడాలని ముందే ఫిక్స్ అయిపోతున్నారు. ఓదెల 2 కూడా అలాంటి సినిమానే. ఈ సినిమాకి నేను వెళ్తాను. ఆడియన్స్ కూడా వెళ్లామని ఫిక్స్ అయ్యారని నమ్ముతున్నాను. మధు గారికి టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. ఈ సినిమా టీజర్ చూడగానే నాకు నచ్చింది సౌందర్ రాజన్ గారి విజువల్స్. మంచి సినిమా చేశారు. బ్లాక్ బస్టర్ కొట్టాలి. ఈ సమ్మర్ కి ఇదే బ్లాక్ బస్టర్ అవుతుందని నా నమ్మకం. విష్ యు ఆల్ ది బెస్ట్'అన్నారు.

హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా సినిమాకి ఎంతో సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ. ఈ సినిమా ఏప్రిల్ 17న పాన్ ఇండియా థియేటర్స్ లో వస్తుంది. తప్పకుండా వెళ్లి చూడండి. ఈ సినిమా సంపత్ గారు మధు గారి కోసం గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. 20 ఏళ్లుగా ఎన్నో ప్రొడక్షన్స్ లో పనిచేశాను. కానీ ఇంత పాషన్ వున్న ప్రొడ్యూసర్, క్రియేటర్స్ చాలా అరుదుగా ఉంటారు. ఈ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. శివశక్తి పాత్ర, ఈ సినిమా నా కెరీర్లో చాలా స్పెషల్ గా ఉండబోతుంది.17 ఏప్రిల్ కోసం చాలా ఈగర్ వెయిట్ చేస్తున్నాను. మధుగారు ఈ సినిమాని చాలా అద్భుతంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్మించారు. ప్రతి ప్రమోషన్ మెమోరబుల్ గా చేశారు. ఈ ఈవెంట్ కొచ్చి మమ్మల్ని విష్ చేసిన శర్వానంద్ గారికి థాంక్యూ. శర్వానంద్, నేను ఎప్పుడూ మీట్ కాలేదు. ఆయనతో కలిసి నటించాలనుంది. శివశక్తి పాత్రను నాకు ఇచ్చినందుకు సంపత్, అశోక్ తేజకు కృతజ్ఞతలు. వశిష్ఠ అద్భుతంగా నటించారు. అజినిస్ గారు ఈ సినిమాకి సోల్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది. మీ అందరి రెస్పాన్స్ కోసం ఎదురు చూస్తున్నాను'అన్నారు.

డైరెక్టర్ సంపత్ నంది మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈవెంట్ కి వచ్చి మమ్మల్ని విష్ చేసిన శర్వా గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. తమన్నా గారు చాలా దూరం ట్రావెల్ చేసి ఒక స్పెషల్ చాపర్ లో ఈవెంట్ కి వచ్చారు. థాంక్యూ తమన్నా గారు. ఈ సినిమాకి వచ్చిన బజ్ చూస్తుంటే భయం వేస్తుంది. మధుగారు దిష్టి తగులుతుందని అంటున్నారు. ఆ దిష్టి సంగతి నాకు తెలియదు గానీ అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. దిష్టి తగిలేలాగా సినిమాకి బజ్ వచ్చిందంటే కారణం మీడియా. ఈ సందర్భంగా మీడియా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సినిమా డైరెక్షన్ డిపార్ట్మెంట్ కి రైటింగ్ డిపార్ట్మెంట్ కి అందరికీ థాంక్యూ. ఇలాంటి సినిమా చేయాలంటే చాలా రీసెర్చ్ వర్క్ కావాలి. దానికి సహకరించి నాకు ఎన్నో పుస్తకాలు రిఫర్ చేసిన వీరందరికీ థాంక్యూ. డైరెక్టర్ అశోక్ వెరీ పాజిటివ్ సోల్. తనకి మంచి జరగాలని ఓదెల ఫ్రాంచైజ్ స్టార్ట్ చేశాను. తనకి కచ్చితంగా మంచి జరుగుతుంది. నిర్మాత మధుగారు లేకపోతే ఈ కథ లేదు. ఆయన వల్లే ఈ జర్నీ సాధ్యమైంది. సౌందర్ రాజన్ బ్యూటిఫుల్ విజువల్స్ ఇచ్చారు. అజినీష్ ఎక్స్ట్రాడినరీగా మ్యూజిక్ చేశారు. ఒక గొప్ప థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. ఏప్రిల్ 17 గురువారం రోజు అందరూ థియేటర్స్ కి రండి. ఈ సినిమా మిమ్మల్ని డిస్పాయింట్ చేయదు. ఇది నా గ్యారెంటీ.'అన్నారు

డైరెక్టర్ వశిష్ఠ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. సంపత్ నంది గారు ప్రొడక్షన్ అదిరిపోయింది. సంపత్ గారి లక్కీస్ట్ హీరోయిన్ తమన్నా గారు. ఫస్ట్ సినిమా తప్ప అన్ని సినిమాలు సంపత్ గారు తమన్నా గారితో చేశారు. అన్ని సూపర్ హిట్లు. ఈ సినిమా కూడా అంతకుమించి సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను. నాగ సాధువుగా తమన్నా గారిని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రమోషనల్ కంటెంట్ చాలా బాగుంది . తమన్నా గారి పర్ఫార్మెన్స్ చాలా మ్యాసీవ్ గా ఉంది . ఏప్రిల్ 17న థియేటర్స్ అన్ని శివశక్తిమయం కావాలని కోరుకుంటున్నాను'అన్నారు.

యాక్టర్ వశిష్ఠ ఎన్ సింహా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది అందరూ గర్వపడే సినిమా. చాలా ఎఫర్ట్ పెట్టి చేశాం. ప్రొడ్యూసర్ మధుగారు చాలా ఫ్యాషన్ ఉన్న నిర్మాత. హోంబలే ప్రొడక్షన్స్ లా మధు క్రియేషన్స్ కూడా చాలా పెద్ద బ్యానర్ కాబోతుంది.

ఈ టీం అంటే నాకు ఒక ఫ్యామిలీ. ఇలాంటి ఫీలింగ్, సంపత్ నందిగారి రైటింగ్ గురించి మనందరికీ తెలుసు. అయితే ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాలు ఒక ఎత్తు. ఇది మరో లెవల్లో ఉండబోతుంది. అంత అద్భుతమైన రైటింగ్ ఇందులో ఉంది. ఈ సినిమా అందరిని గొప్పగా ఎంటర్టైన్మెంట్ చేయబోతుంది. ఈ సినిమాకి పవర్ హౌస్ తమన్నా గారు. తమన్నా గారితో యాక్ట్ చేసిన ప్రతి మూమెంట్ చాలా ఎంజాయ్ చేశాను. ఈ సినిమాలో తమన్నా గారి పెర్ఫార్మెన్స్ మరో లెవెల్ లో ఉండబోతుంది'అన్నారు.

నిర్మాత డి మధు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకి ముఖ్య అతిథిగా విచ్చేసిన శర్వా గారికి ధన్యవాదాలు. ఆయన గమ్యం సినిమా అంటే చాలా ఇష్టం. తమన్నా గారికి థాంక్యూ వెరీ మచ్. ఈ సినిమాకు పనిచేసిన టెక్నీషియన్స్ కి ఆర్టిస్టులు అందరికీ ధన్యవాదాలు.

ఈ సినిమాని మొదలు పెట్టినప్పుడు ఎంత సంతోషంగా ఉన్నాము. పూర్తి చేసినప్పుడు కూడా అంతే ఎంజాయ్ చేస్తూ వర్క్ చేసాం. ఇది మా సంపత్ నందిగారి వల్లనే సాధ్యపడిందని భావిస్తున్నాను. సంపత్ నంది గారు మేము ఒక టీం వర్క్ గా ఈ సినిమాని అద్భుతంగా తీర్చిదిద్దడం జరిగింది. ఏప్రిల్ 17న ఏం జరగబోతుందో మాకు తెలుసు . ఈ సినిమా కోసం రాజీవ్ అద్భుతమైన సెట్స్ వేశారు. మంచికి చెడుకు మధ్య జరిగే యుద్ధం ఈ సినిమా. ఏప్రిల్ 17న సినిమా రిలీజ్ అవుతుంది. ఆడియన్స్ అంచనాలకు మించి ఈ సినిమా ఉంటుంది.'అన్నారు

డైరెక్టర్ అశోక్ తేజ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సిటీ మార్ సినిమా షూటింగ్ కి వెళ్ళాను. ఫస్ట్ టైం తమన్నా గారిని చూసాను రెండో రోజు కూడా మళ్లీ వెళ్లాను. తమన్నా గారితో ఒక ఫోటో కావాలని సంపత్ గారిని అడిగాను. ఫోటో కాదుగాని సినిమా ఇస్తానని ఆయన చెప్పారు. నేను ఫోటో అడిగితే సినిమా ఇచ్చిన సంపత్ నందిగారికి థాంక్యూ వెరీ మచ్. తమన్నా గారితో ఒకసారి సినిమా చేస్తే మళ్ళీ మళ్ళీ చేయాలనిపిస్తుంది. ఈ కథ నుంచి ఓకే చేసినందుకు తమన్నా గారికి థాంక్యూ. నిర్మాత మధు గారికి రావలసిన పేరు డబ్బు వచ్చేసింది. నేను హ్యాపీగా ఉన్నాను. ఈ సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చాలా గ్రాండ్ స్కేల్ లో తీశారు. ఆయన ఇండస్ట్రీలో పెద్ద ప్రొడ్యూసర్ గా నిలబడాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకి పనిచేసిన ఆర్టిస్టులు టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా థాంక్స్ చెప్తున్నాను మూవీ 17న రిలీజ్ అవుతుంది. ఎప్పుడు చూడని విజువల్స్ ఇందులో ఉన్నాయి. తప్పకుండా చూడండి'అన్నారు.

ప్రొడ్యూసర్ రాధా మోహన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఓదెల రైల్వే స్టేషన్ నా ప్రొడక్షన్. ఓదెల 2 మధు గారు కంటిన్యూ చేశారు.

మూడో పార్ట్ ఏమవుతుందో తర్వాత చెప్తాను. ఈ సినిమాలో పనిచసిన టెక్నీషియన్స్ ఆర్టిస్టులు నాకు సుపరిచితం. వారందరికీ నా బెస్ట్ విషెస్. సంపత్ నంది గారితో లాంగ్ జర్నీ. నెక్స్ట్ సినిమా కూడా ఆయనతోనే చేస్తున్నాను. ఓదెల 2 కాన్సెప్ట్ చాలా డిఫరెంట్ ఈ ట్రెండ్ కి తగ్గ సినిమా ఇది. ఆడియన్స్ అందరికీ ఖచ్చితంగా నచ్చుతుందని నా దృఢ విశ్వాసం. ఆడియన్స్ అద్భుతంగా ఎంజాయ్ చేయగలరు. ఈ సినిమా సక్సెస్ మీట్ లో మళ్ళీ కలుద్దాం'అన్నారు

ఆర్ట్ డైరెక్టర్ రాజీవ్ నాయర్ మాట్లాడుతూ...సంపత్ నంది గారితో కలిసి వర్క్ చేయడం గొప్ప అవకాశం గా భావిస్తున్నాను. ఈ సినిమా కోసం వండర్ఫుల్ యూనివర్స్ క్రియేట్, రీ క్రియేట్ కూడా చేసాం. డెఫినెట్ గా ఈ సినిమా ఒక విజువల్ ట్రీట్ లా ఉండబోతోంది. ఈ సినిమా గొప్ప సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను'అన్నారు. మూవీ యూనిట్ అంతా ఈ వేడుకలో పాల్గొన్నారు.

ఆది సాయి కుమార్ శంబాల మేకింగ్ వీడియో రిలీజ్.. ఆసక్తి పెంచుతున్న విజువల్స్

యంగ్ హీరో ఆది సాయి కుమార్ కెరీర్ డిఫరెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అవుతోంది. ప్రతి సినిమాలో వైవిధ్యం చూపిస్తూ దూసుకుపోతున్న ఈ హీరో ప్రస్తుతం ఆడియెన్స్‌ను నూతన ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా చేస్తున్నారు. ఆ సినిమానే శంబాలా. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా 'శంబాల' చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు ఆది సాయి కుమార్.

షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకు 'ఏ-యాడ్ ఇన్‌ఫినిటిమ్' ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఖర్చులకు ఎక్కడా రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఆది సాయి కుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుతున్న దర్శకనిర్మాతలు.. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు.

ఇప్పటికే శంబాల మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ మొదలుకొని.. వరుసగా వస్తున్న అన్ని అప్ డేట్స్ సినిమాపై అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా శంబాలా మేకింగ్ వీడియో వదిలారు మేకర్స్. టీజర్ లోడింగ్ అంటూ వదిలిన ఈ వీడియోలో సినిమా కోసం చిత్రయూనిట్ ఏ రేంజ్ లో కష్టపడుతోందో చూపిస్తూ ఆసక్తిరేకెత్తించారు. తాజాగా విడుదల చేసిన ఈ వీడియో సినిమాపై ఉన్న అంచనాలకు రెక్కలు కట్టింది. చిత్రంలో భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చూడబోతున్నామని ఈ వీడియో చెప్పకనే చెప్పింది.

ఈ శంబాల చిత్రంలో ఆది సాయి

కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండగా.. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఇదివరకెన్నడూ టచ్ చేయని పాయింట్, కథతో ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో ఫిల్మ్ మేకింగ్‌లో శిక్షణ పొందిన యుగంధర్ ముని హాలీవుడ్ స్థాయి నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో రూపొందిస్తున్నారు. ఈ మూవీలో విజువల్స్, సాంకేతికత అత్యున్నత స్థాయిలో ఉండేలా చూసుకుంటున్నారు. ఈ చిత్రానికి భారతీయ సంగీత విద్వాంసుడు శ్రీరామ్ మద్దూరి సంగీతాన్ని అందిస్తున్నారు. అతి త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్ సహా మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ వదులుతామని చిత్రయూనిట్ చెబుతోంది.

అర్జున్ S/O వైజయంతి' నెక్స్ట్ ఏం జరుగుతుందనే ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేసే హై ఎమోషన్ యాక్షన్ మూవీ

ఎన్టీఆర్ గారు చెప్పినట్లు ఖచ్చితంగా బిగ్ హిట్ అవుతుంది: ప్రొడ్యూసర్స్ సునీల్ బలుసు, అశోక్ వర్ధన్ ముప్పా

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'అర్జున్ S/O వైజయంతి' టీజర్, ట్రైలర్, సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

అర్జున్ S/O వైజయంతి మూవీ ఎలా స్టార్ట్ అయింది?

-కళ్యాణ్ రామ్ గారితో ఒక సినిమా చేయాలనుకున్నాం. ఆయన ఎక్స్పెరిమెంటల్ ఫిలిమ్స్ ఎక్కువగా చేస్తున్నారు. ఒక మాస్ కమర్షియల్ సినిమాని ఆయనతో చేయాలని ఈ కథని సిద్ధం చేయించాం. కథ ఆలోచన దగ్గర నుంచి ప్రతిదీ కళ్యాణ్ రామ్ గారి కోసం తయారుచేసినవే. మదర్ క్యారెక్టర్ ను విజయశాంతి గారు చేయాలని ముందే ఫిక్స్ అయ్యాం. అన్ని ప్లాన్ చేసుకుని చేసిన సినిమా ఇది. మంచి ఎమోషనల్ యాక్షన్ ఫిల్మ్.

దర్శకుడిగా ప్రదీప్ గారిని ఎంపిక చేసుకోడనికి కారణం?

-ప్రదీప్ గారితో నేనొక వెబ్ ఫిల్మ్ చేశాను. ఆయనతో నాకు మంచి ఎక్స్పీరియన్స్ ఉంది. అయినా కమర్షియల్ మీటర్ తెలిసిన డైరెక్టర్. ఈ కథకు ఆయన బెటర్ అనిపించింది. హై ఎమోషన్ వున్న ఈ సినిమాని ఆయన అద్భుతంగా తీశారు.

అశోక్ గారు మీరు అలా ఎలా సినిమా చేసి పదేళ్లు అవుతుంది. మళ్లీ ఈ సినిమా చేయడం ఎలా అనిపించింది?

-అలా ఎలా సినిమా నా ఫ్రెండ్ అనీస్ కోసం చేశాను. అందులో సునీల్ కూడా ఉన్నారు. ఆ సినిమాని సునీల్ నే ప్రమోట్ చేశారు. కళ్యాణ్ గారు నా ఫ్రెండ్. అందరం కలసి ఒక సినిమా చేద్దామని ఈ ప్రాజెక్ట్ చేయడం జరిగింది.

విజయశాంతి గారి పాత్ర గురించి?

-లేడీ పోలీస్ ఆఫీసర్ అనగానే విజయశాంతి గారే గుర్తుకు వస్తారు. కర్తవ్యం సినిమా స్ఫూర్తితో తీర్చిదిద్దిన పాత్రలో కనిపిస్తారు. ఈ కథని ఆమె ఓకే చేస్తారని మాకు గట్టి నమ్మకం. మా నమ్మకం ప్రకారం ఈ సినిమాని ఆమె ఒప్పుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో చాలా పవర్ ఫుల్ రోల్ చేశారు.

సినిమాకి చాలా బడ్జెట్ అయ్యిందని విన్నాం.. కొత్త దర్శకుడితో ఇంత స్కేల్ లో చేయడం రిస్క్ అనిపించలేదా?

-కళ్యాణ్ రామ్ గారితో ఒక మంచి మాస్ యాక్షన్ కమర్షియల్ సినిమా చేయాలని అనిపించింది. దానికి తగ్గట్టుగా ఎక్కడా కాంప్రమైస్ కాకుండా ఈ సినిమాను నిర్మించాం. ముందు మేము ఈ కథని నమ్మాం. కథకు కావాల్సినది ఖర్చు చేశాం. ఖర్చు చేసిన ప్రతి రూపాయి మీకు స్క్రీన్ మీద కనిపిస్తుంది.

ఫైనల్ అవుట్ ఫుట్ చూసుకున్నాక మీ అంచనాలు అందుకున్నట్లు అనిపించిందా?

-కచ్చితంగా. మేము అనుకున్న దాని కంటే సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.

ఎన్టీఆర్ సినిమా చూసి మీతో ఏం షేర్ చేసుకున్నారు ?

-సినిమా ఫస్ట్ చూసింది ఎన్టీఆర్ గారే. ఆయన చూసిన తర్వాత చాలా కాన్ఫిడెంట్ గా చెప్పారు. ఎమోషనల్ యాక్షన్ బెస్ట్ ఉందని చెప్పాను. రికార్డింగ్ దగ్గర కాంప్రమైజ్ కాకుండా చూకోమని చెప్పారు. అజీనిష్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. ఎన్టీఆర్ గారు చెప్పినట్లు చివరి ఇరవై నిముషాలు కళ్ళు చెమ్మగిల్లేలా వుంటుంది. ఇలా రావడానికి కారణం సినిమా బిగినింగ్ నుంచి బిల్డ్ చేసిన ఎమోషన్. ఎన్టీఆర్ గారు చెప్పినట్టు సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుంది.

కథ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

-ఈ సినిమా కథ చాలా అద్భుతంగా కుదిరింది. కళ్యాణ్ రామ్ గారు విజయశాంతి గారి క్యారెక్టర్స్ పోటాపోటీగా ఉంటాయి. పెర్ఫార్మెన్స్ పరంగా చూసుకుంటే ఈక్వెల్ గా వుండే క్యారెక్టర్స్.

సినిమాలో ఎమోషనల్ అద్భుతంగా వుంటుంది. సెకండ్ హాఫ్ ఆడియన్స్ ఫోన్ బయటికి తీయరు. అంతా ఎంగేజింగ్ గా ఉంటుంది. నెక్స్ట్ ఏం జరగబోతుందనే ఎక్సయిట్మెంట్ వుంటుంది. ప్రతి యాక్షన్ సీన్ కథలో భాగంగానే వస్తుంది. ఇలాంటి గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే ఉన్న సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి.

-కళ్యాణ్ రామ్ గారు విజయశాంతి గారు చాలా అద్భుతంగా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ వలన సినిమా ఇంత గొప్పగా వచ్చింది. మేము అనుకున్న ఎమోషన్ ని చాలా నిజాయితీగా చెప్పాము.

-ఈ సినిమాని, కథని ఒప్పుకోవడం కళ్యాణ్ రామ్ గారి గొప్పతనం. మదర్ క్యారెక్టర్ కి ఇంత ఇంపార్టెన్స్ ఇవ్వడం అనేది మామూలుగా జరగదు. కళ్యాణ్ గారి గొప్ప మనసుతోనే ఇలాంటి సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. సినిమాకి అన్ని వైపులు నుంచి అద్భుతమైన బజ్ వుంది

సోహెల్ ఖాన్ క్యారెక్టర్ గురించి ?

-ఈ సినిమా నటీనటుల విషయంలో చాలా కేర్ తీసుకున్నాం. ఏదైనా సినిమాలో కొత్తగా అనిపించాలంటే పాత్రలకు ఎంచుకునే కాస్టింగ్ కొత్తగా ఉండాలి. ఈ సినిమాలో విలన్ క్యారెక్టర్ కి సోహెల్ ఖాన్ ని తీసుకోవాలని ఆలోచన డైరెక్టర్ గారిది. తను అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు,

ఇందులో మీకు బెస్ట్ అనిపించిన ఎపిసోడ్ ఏమిటి?

-ఇందులో మూడు ఎపిసోడ్లు ది బెస్ట్ అనిపించాయి. ఈ మూడు ఎపిసోడ్లు కూడా సెకండ్ హాఫ్ లో వస్తాయి. మూడు కూడా దేనికవే ప్రత్యేకంగా ఉంటాయి.

మీరు ఇద్దరు ప్రొడ్యూస్ చేశారు కదా... మీ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ రాలేదా?

-మేము ఎప్పటినుంచో ఫ్రెండ్స్. మా ఇద్దరికీ ఒక మంచి వేవ్ లెంత్ వుంది. అందుకే కలిసి వర్క్ చేయగలుగుతున్నాం,.

సునీల్ గారు నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏమిటి?

-మూడు సినిమాలు ఉన్నాయండి. జగుతున్నాయి ?

అశోక్ గారు నెక్స్ట్ ఏం చేస్తున్నారు? ఎలాంటి సినిమాలు చేయబోతున్నారు?

-ఈసారి నా నుంచి రెగ్యులర్ గా సినిమాలు వస్తాయి. నాకు పర్సనల్ గా థ్రిల్లర్స్ ఇష్టం.

ఏప్రిల్ 18న రాబోతోన్న 'డియర్ ఉమ' అందరికీ అవగాహన కల్పించేలా ఉంటుంది.. చిత్ర నిర్మాత, రచయిత, హీరోయిన్ సుమయ రెడ్డి

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా సుమయ రెడ్డి మీడియాతో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

సుమయ రెడ్డి గారు మీ నేపథ్యం ఏంటి?

మాది అనంతపూర్. మోడలింగ్ రంగం నుంచి ఇటు వైపు వచ్చాను. నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే ఇష్టం. మొదట్లో సినిమాలు చేయడం అంటే చాలా ఈజీ అనుకున్నాను. కానీ అది అంత సులభం కాదు అని అర్థమైంది.

డియర్ ఉమ కథను రాయడానికి, సినిమా చేయడానికి స్ఫూర్తి ఏంటి?

కరోనా టైంలో నాకు ప్రతీ రోజూ ఓ కల వస్తూనే ఉండేది. అది నన్ను వెంటాడుతూ ఉన్నట్టుగా అనిపించింది. అలా ఆ కలలో వచ్చిన పాయింట్ మీదే కథను రాసుకున్నాను. అందరికీ కనెక్ట్ అయ్యేలా మా చిత్రం ఉంటుంది.

డియర్ ఉమ చిత్రంలోకి పృథ్వీ అంబర్ ఎలా వచ్చారు?

తెలుగు హీరోని ట్రై చేశాం. కానీ చాలా కారణాల వల్ల మిస్ అవుతూ వచ్చాం. కానీ పృథ్వీ అంబర్‌కి కథ చెప్పిన వెంటనే ఓకే చేశారు. కొత్త ప్రొడక్షన్ అని కూడా చూడకుండా కథ నచ్చిన వెంటనే ఓకే చెప్పారు.

డియర్ ఉమ చిత్రంలో వైద్య రంగం మీద విమర్శలు గుప్పిస్తున్నారా?

కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరిగే వాటిని చూపించబోతున్నాం. డాక్టర్లు, పేషెంట్స్‌కి మధ్యలో ఉండే పర్సన్స్ సరిగ్గా లేకపోతే ఏం జరుగుతుందో చూపిస్తాం.

డియర్ ఉమ చిత్రం ఎలా ఉండబోతోంది?

డియర్ ఉమ చిత్రం కాస్త ఫిక్షనల్. కాస్త రియల్. సోషల్ మెసెజ్ అని కాకుండా ఓ సొల్యూషన్‌ని కూడా చెబుతాం. అందరికీ అవగాహన కల్పించేలా చిత్రం ఉంటుంది. హీరోయిన్‌గా ఉండి నిర్మాతగానూ సినిమాను చేయాలని అనుకోలేదు. కానీ అలా చేయాల్సి వచ్చింది.

డియర్ ఉమ చిత్రానికి బడ్జెట్ పెరిగిందా?

డియర్ ఉమ సినిమాకి ముందు అనుకున్న దానికంటే ఎక్కువే పెరిగింది. కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ ఇలా అందరినీ పెద్ద వాళ్లని తీసుకున్నాం. ఆర్టిస్టుల్ని కూడా చాలా పెద్ద వాళ్లని తీసుకున్నాం. అలా ముందుకు వెళ్తూ ఉన్న కొద్దీ బడ్జెట్ పెరుగుతూనే వచ్చింది.

నటించడం కష్టమా? సినిమాలు నిర్మించడం కష్టమా?

నటించడం చాలా సులభం. నిర్మాతగా ఉండటం చాలా కష్టం. అసలు ఒక్కోసారి ఎందుకు డబ్బులు ఖర్చు పెడుతున్నామో కూడా తెలీదు. కష్టపడి సంపాదించిన డబ్బు అంతా అలా వెళ్తుంటే బాధగానే